www.manamnews.com /manamnews

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శనివారం
07-10-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 248
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


భాద్రపద మాసం, శనివారం, తిథి : అష్టమి ఉ.08.08 వరకు, నక్షత్రం: పునర్వసు, సా:11.57 వరకు, వర్జ్యం: ఉ.08.53-10.40 వరకు, దుర్మహూర్తం: ఉ.07.45-08.32 వరకు, రాహుకాలం: మ.09.07-10.35 వరకు

## నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తాం



నక్సలిజం మానవాళికి శాపం : అమిత్ షా
వామపక్ష తీవ్రవాదంపై పలు రాష్ట్రాలతో సమీక్ష

2

## సర్కారు బడుల్లో.. నవశకం

బడి పిల్లల భవితకు వరం..
బలవర్ధకమైన ఉపాహారం..

పేద పిల్లలకు వరం సీఎం అల్పాహారం

రాష్ట్ర వ్యాప్తంగా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రారంభం



రాష్ట్రంలో ప్రభుత్వం నవ శకానికి నాంది పలికింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉండే పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు మానవీయ కోణంలో స్పందించింది. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు శ్రీకారం చుట్టింది.

మెనూలో ఇడ్లీ సాంబార్, పూరీ కుర్మా కూడా..

ఆరు రోజుల్లో రోజుకో రకం అందించేలా మెనూ

స్కూల్ వేళలకు 45 నిమిషాల ముందే బ్రేక్ ఫాస్ట్

దసరా నుంచి అన్ని పాఠశాలల్లో అమలు

23 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం

దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ

కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ కేవలం విద్యార్థుల కడుపు నింపే కార్యక్రమం మాత్రమే కాదు

స్కూల్స్‌లో డ్రాప్ ఔట్స్ తగ్గించి, బడి బాట పట్టిస్తుంది

ఇది విద్యావ్యవస్థలో సమూల మార్పు తెస్తుంది : మంత్రి హరీశ్ రావు

మానవీయ కోణంలో ఆలోచించే పేద విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం : మంత్రి సబితా ఇంద్రారెడ్డి

విశేషాలు... 2లో

## దేశంలో ప్రాంతీయ పార్టీలన్నీ కుటుంబ పార్టీలే!

కేసీఆర్‌కు ఒక సందేశం..
వచ్చే ఎన్నికల్లో అన్నీ మునిగిపోతాయి

కుటుంబపాలన అంతం కావడం ఖాయం

తెలంగాణ వికాసం కోసం కేంద్రం 9 ఏళ్లలో 9 లక్షల కోట్లు కేటాయించింది

బీఆర్ఎస్‌ను గద్దె దించడం ద్వారానే అవినీతికి అడ్డుకట్ట వేయొచ్చు

గ్రామాలకు వెళ్లి.. ఎన్నికల ప్రచారాన్ని స్టార్ట్ చేయండి

బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



**హైదరాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్):** తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలన రజాకార్లను తలపిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్ కుటుంబపాలన అంతం కావడం ఖాయమన్నారు. మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్లో జరిగిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నడ్డా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి మోదీ సర్కార్ నిధులు కేటాయించడం లేదని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను నడ్డా తిప్పికొట్టారు. తెలంగాణ వికాసం కోసం కేంద్రం 9 ఏళ్లలో 9 లక్షల కోట్లు కేటాయించిందని ఈ సందర్భంగా లెక్కలతో సహా వివరించారు. ఇటీవల గిరిజన విశ్వవిద్యాలయం, పసుపు బోర్డును మోదీ ప్రకటించారని గుర్తు చేశారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ గతంలో ప్రాంతీయ ..మిగతా 2లో



## బీజేపీ గొంతుకగా మారి ప్రజల పక్షాన పోరాడాలి

బీజేపీ శ్రేణులు ఆశించిన స్థాయిలో పని చేయడం లేదు!
బీజేపీకి ఓటేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు
కేసీఆర్ సర్కార్‌పై విసిగిపోయారు: బండి సంజయ్

2



కానిస్టేబుల్ చెంప చెల్లుమనిపించిన హోంమంత్రి



## బీఆర్ఎస్‌కు బిగ్ షాక్..

కాంగ్రెస్‌లోకి కసిరెడ్డి..
కండువా కప్పిన పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే

**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చేరారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. నాతో పాటు ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఇతర నేతలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కాంగ్రెస్‌లో చేరారు.. తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రం అభివృద్ధి చెందాలని, నిరుద్యోగం లేకుండా పోవాలని యువత కోరుకుంది అని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి ఉన్నా.. లేకున్నా కల్వకుర్తి మాత్రం అభివృద్ధి జరగడం లేదు.. ప్రాజెక్ట్ కు కల్వకుర్తి పేరు పెట్టారు తప్ప నీళ్ళు మాత్రం పారలేదు.. భూ సమీకరణకు ఇంత వరకు డబ్బులు ఇవ్వలేదు అని కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. పెద్ద ..మిగతా 2లో

## సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం సూపర్..




పిల్లల పౌష్టికాహారం కోసమే బ్రేక్‌ఫాస్ట్

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

అల్పాహారం రుచిగా ఉంది

నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని అందివ్వాలి

వెస్ట్‌మారేడుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందివ్వాలనే ఉద్దేశంతో శ్రీకారం చుట్టిన సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం సూపర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అల్పాహారం రుచిగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని వెస్ట్‌మారేడుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మంత్రి టిఫిన్ చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ..మిగతా 2లో



## వరంగల్ తూర్పులో నిలిచేది గెలిచేది నన్నపునేని

వరంగల్ తూర్పు సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్

విశేషాలు... 4లో

## రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం



కాంగ్రెస్ కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు కావస్తున్నా.. నేటికి ఆ ఇండ్లు పూర్తి చేయకుండా అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా ఉన్నారు

నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు

**హుజూర్‌నగర్, అక్టోబర్ 6 (మనంన్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వస్తుందని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని 1వ వార్డు దద్దనాలచెర్వు కాలనీ నుండి 200ల కుటుంబాలు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారందరికి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ హయాంలో జరిగింది ఏమి లేదన్నారు. పట్టణంలోని ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న తన హయాంలో దేవదాయ శాఖ నుండి భూమి సేకరించి 2,300 ఇండ్లను 80 శాతం పూర్తిచేసానని బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు కావస్తున్న నేటికిని ఆ ఇండ్లు పూర్తి చేయకుండా అర్హులైన నిరుపేదలకు ఇవ్వకుండా ఇప్పుడు ఎన్నికల వస్తున్న వేల 1000 మందికి ఇండ్లు ఇస్తామని దరఖాస్తు చేసుకోమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రవైట్ భూములు, లే ఆవుట్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని అవినీతి అక్రమాలకు అడ్డగా మారిందని, గంజాయి దందా విచ్చలవిడిగా చేపడుతున్నారని వీటిపై ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ..మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చు

ఎప్పుడో ఒకసారి నేనూ అవుతా..!

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**నల్లగొండ, అక్టోబర్ 6 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో ఎవరైనా సీఎం కావొచ్చు.. ఏదో ఒక రోజు తాను సీఎం అవుతానన్నారు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి. మోసపు మాటలతో ఎన్నికల్లో మళ్లీ గెలవాలని కేసీఆర్ చూస్తున్నారని ఆరోపించారు. తాను ఎక్కడికి వెళ్తే అక్కడ కుట్రతో కేటీఆర్ కరెంటు కట్ చేయిస్తున్నారని ఆరోపించారు. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మెజార్టీ విషయంలో నల్గొండలో నాకు, నకిరేకల్‌లో వీరేశంకు పోటీ ..మిగతా 2లో

## అసెంబ్లీ ఎన్నికలకు మోగనున్న నగారా..

దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణకు సమాయత్తం

అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులతో సీఈసీ భేటీ

అక్టోబర్ 8-10 మధ్య షెడ్యూల్ ప్రకటన?




**న్యూఢిల్లీ, అక్టోబర్ 6 (మనం న్యూస్):** ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులతో సీఈసీ భేటీ అయింది. తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌తో పాటు మిజోరాం ఎన్నికల పరిశీలకులతో అనేక అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం చర్చించింది. ఈ సమావేశానికి మొత్తం 1180 మంది ఎన్నికల పరిశీలకులు హాజరయ్యారు. సజావుగా ఎన్నికల నిర్వహణతో పాటు మద్యం, డబ్బు అక్రమ రవాణాను అరికట్టడం, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయాలని వారికి ఎన్నికల సంఘం అవగాహన కల్పించింది. మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణలలో అసెంబ్లీ ఎన్నికల సమాయత్తం ..మిగతా 2లో



## రాష్ట్రంలో బీఆర్ఎస్‌కి హ్యాట్రిక్ విజయం

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12సీట్లు గెలుస్తాం

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి

**హుజూర్‌నగర్(చింతలపాలెం), అక్టోబర్ 6 (మనంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయని అధికారంలోకి రాబోయేది బీఆర్ఎస్ పార్టీనే అని హ్యాట్రిక్ విజయం సాధిస్తామని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. చింతలపాలెం మండలం బుగ్గమాధారంలో ఎమ్మెల్యే శానంపూడి ..మిగతా 2లో

### మంచిమాట

నీవు బ్రతికుండేది కేవలం
ఈ రోజు మాత్రమే అన్నట్లు..
నీ కర్తవ్యాన్ని నిర్వహించు
ఫలితాన్ని మాత్రం
భగవంతునికి వదిలివేయి
అప్పుడు ప్రపంచంలోని
ఏ బాధా మీ దరి చేరదు !!

శుభోదయం

## విజృంభిస్తున్న విష జ్వరాలు

- పట్టించుకోని మున్సిపల్
- కౌన్సిలర్ పున్న లావణ్య-సది



హుస్నాబాద్, అక్టోబర్ 06, (మనం న్యూస్): గత కొద్ది రోజులుగా ప్రబలుతున్న విష జ్వరాలతో పట్టణ ప్రజలు వణికిపోతున్నారని కౌన్సిలర్ పున్న లావణ్య-సది అన్నారు. శుక్రవారం మీడియాకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు విష జ్వరాల బారిన పడిన మంచానికే పరిమితమవుతున్నారు. సకాలంలో వైద్యం అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నా జ్వరం తగ్గక పోవడంతో హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి, కరీంనగర్, సిద్దిపేట ఆసుపత్రులకు వెళుతున్నారని ఆమె తెలిపారు. బస్తీల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని ఆమె కోరారు. వర్షాలు, పారిశుధ్యలోపం కారణంగా పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. జ్వరాలతో ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య నానాటికి పెరుగుతోందన్నారు. ఇంత జరుగుతున్నా పురపాలక సంఘం చైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌లు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధకరమన్నారు. నామ మాత్రపు పట్టణ పరిశుభ్రత పేరుతో ఫోటో షూట్‌లు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. పారిశుధ్య నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు భరోసా కల్పించేందుకు పారిశుధ్య నిర్వహణపై చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేసారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చిన్నకోడూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మండల కేంద్రమైన చిన్నకోడూరుతోపాటు రామంచ, పెద్దకోడూరు గ్రామాలలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రామంచలో గౌడ సంఘం భూమిపూజ, రూ. 20 లక్షలతో రెండు సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్దకోడూరులో రజక సంఘం శంకుస్థాపన చేసిన అనంతరం బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మంత్రి హరీష్‌రావు సొంత నిధులతో ఉపాధిహామీ కూలీలకు టిఫిన్ బాక్సులను పంపిణీ చేశారు. విద్యుత్ కనెక్షన్‌లున్న ప్రతి ఇంటికి మూడు ఎల్ఈడి బల్బులను అందజేశారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులోని ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉమేష్‌చంద్ర, సంతోష్ విక్రమాదిత్య, బట్టు లింగమూర్తి, ఆయాగ్రామాల ఎంపిటిసిలు, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావే మా నాయకుడు



చిన్నకోడూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : తమ కష్టసుఖాలను తెలుసుకొని తమకు న్యాయం చేసే మంత్రి హరీష్‌రావే ఎప్పటికీ తమకు నాయకుడంటూ మండలంలోని ఈవెంట్స్ అసోసియేషన్ సభ్యులు, బైండ్ల సంఘం సభ్యులు అన్నారు. రాబోయే ఎన్నికలలో మా ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసుకొని తీర్మాణ పత్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డకు కానుకగా బతుకమ్మ చీర



నంగునూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : ప్రతి ఆడబిడ్డకు కానుకగా బతుకమ్మ చీరలను సీఎం కేసీఆర్ అందించడం జరుగుతుందని రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశంతో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో మహిళలు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్, నాయకులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, రాజు, కృష్ణ, రాజయ్య, రాజేశం, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ స్వామి గౌడ్



కొమురవెల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్): కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా గ్రామంలో మహిళలందరికీ శుక్రవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు సునీత, ఖాజా బీ, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కనకయ్య, అంగన్‌వాడి టీచర్ భారతి, గ్రామస్తులు శ్రీనివాస్, మౌలానా, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వరం 'అల్పాహారం'

- ప్రారంభించిన ఎమ్మెల్యే సతీశ్
- పొద్దుగాల విద్యార్థుల పస్తులకు చెల్లు
- రూ.2.48 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- పేదల కోసం సీఎం కేసీఆర్ వినూత్న పథకం
- కేసీఆర్ పాలనలో అన్నీ సంచలనాలే
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్





కోహెడ, అక్టోబర్ 06, (మనం న్యూస్) : విద్యార్థులకు పొద్దుగాల పూట పస్తులకు ఇక కాలం చెల్లిందని, సీఎం కేసీఆర్ మానవతా దృక్పథంలో అమలు చేసిన ముఖ్యమంత్రి అల్పాహార పథకంతో పాఠశాలల్లోని విద్యార్థులకు నిత్యం ఉదయం అల్పాహారం అందుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ''సీఎం బ్రేక్‌ఫాస్ట్'' అని అన్నారు. ఆహా. అద్భుతమైన అల్పాహార మెనూ బ్రేక్‌ఫాస్ట్‌ను అందరూ ఆశ్చర్యపోయేలా ప్రభుత్వం మెనూను సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. మిల్లెట్ ఇడ్లీ, ఇడ్లీ సాంబార్, ఉప్మా, పూరి, టమాటా బాత్, కిచిడీ, పొంగల్, పోహా, వెజిటబుల్ పలావ్, రకరకాల టిఫిన్లను అందిచనున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం,



స్నాక్స్, కోడిగుడ్లను అందిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. తెలంగాణ సిద్ధించాక విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఎన్నో గొప్ప సంస్కరణలు చేశామన్నారు. ఇప్పుడు మరో ముందడుగు వేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 1 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 672 కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. సన్న బియ్యంతో భోజనం వారానికి మూడు గుడ్లు అందిస్తున్నామని ఆయన తెలిపారు. సన్న బియ్యం కోసం రూ.187 కోట్లు, గుడ్ల కోసం రూ.120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తుందన్నారు. రూ. 32 కోట్లు వెచ్చించి ఐరన్ సూక్ష్మ పోషకాలతో కూడిన రాగి జావను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిప్పా రపు జ్యోతి-శ్రీకాంత్, జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, డిప్యూటీ డీఎమ్‌హె చ్‌వో సౌమ్య, వైద్యాధికారి నిమ్రా, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, కోహెడ సర్పంచ్ పేర్యాల నవ్య, ఉప సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు జాలిగం శంకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా మండల శాఖ అధికారులు, తదితరులున్నారు.

### సీఎం కేసీఆర్ పాలనలో అన్నీ సంచలనాలే...

**- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

సీఎం కేసీఆర్ ఎవరి ఊహలకూ అందని రీతిలో అందిస్తున్న పాలనలో అన్నీ సంచలనాత్మకాలే, తొమ్మిదేండ్లుగా జోరుగా కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమమే అందుకు నిదర్శనం అని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ అన్నారు. మండలంలోని నాగసముద్రాల గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, కోహెడ మండల కేంద్రంలో రూ. 22 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని, ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి పథకం కింద రూ. 32.65 లక్షల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్‌ను, రూ.12 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని, బస్‌షెల్టర్, మోడల్ స్కూల్ బస్‌ను ప్రారంభించిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేసారు. మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌లో మన ఊరు మన బడి పథకం కింద రూ. 43.45 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ. 98.77 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సిఎస్‌సి మీ సేవ సెంటర్‌ను ప్రారంభించారు. ఆనంతరం రూ.20 లక్షలతో నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన, బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధితో పాటు వైద్యారోగ్య సేవల్లోనూ యావత్ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన గుర్తు చేసారు. అభివృద్ధిలో మనతో సరితూగే రాష్ట్రమే లేదని రాబోయే రోజుల్లో మరిన్న అద్భుతాలు సృష్టించుకుందామని ఆయన తెలిపారు.

## లక్ష్యం ఎంచుకుంటే జీవితంలో బంగారు భవిష్యత్తు

- విద్యార్థులు బాగా చదివి గొప్పగా ఎదగాలి
- కేసీఆర్ అల్పాహార పథకం ప్రారంభం
- జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్




దుబ్బాక, అక్టోబర్ 06, (మనం న్యూస్) : విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకున్నట్లయితే జీవితంలో మంచి బంగారు భవిష్యత్తును చేరుకోవచ్చని జిల్లా అదనపు పాలనాధికారి గరిమా అగ్రవాల్ అన్నారు. శుక్రవారం రోజున విద్యార్థులకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో మంచి పేరు సంపాదించాలన్నారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఉదయం ఏమీ తినకుండానే పాఠశాలకు హాజరవుతున్నారని గ్ర



హించిన సీఎం కేసీఆర్ విద్యార్థుల కోసం అల్పాహార పథకం ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో వంటశాల గది, మరుగుదొడ్లు, పాఠశాల ప్రహారీగోడ నిర్మాణాలు సరిగా లేవని విద్యార్థులు అడిషన్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద విద్యార్థుల కోసం అనేక పథకాలు తీసుకువస్తున్నారన్నారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌లు, ఆన్‌లైన్ క్లాస్‌లు కూడా ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కానీ నేడు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అల్పాహార పథకాన్ని తీసుకువచ్చి నెంబర్‌వన్ ముఖ్యమంత్రిగా నిలిచాడన్నారు. విద్యార్థులు అల్పాహారంతో శరీరంలో కొంచెం శక్తి పెరుగుతుందని, దాని ద్వారా విద్యను అభ్యసించడానికి శక్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్‌శర్మ, ఎంఈఓ ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు దేవుని లలిత, ఆస యాదదిరి, ఎస్ఎంసి చైర్మన్ బాలరాజు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు

- అక్కెనపల్లి గ్రామం నుండి కానిస్టేబుళ్లుగా ఎంపికైన నలుగురు అభ్యర్థులు
- సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నంగునూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మంత్రి హరీష్‌రావు సహకారంతో సిద్దిపేటలో ఉచిత కానిస్టేబుల్ శిక్షణ అందిపుచ్చుకొని నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో కానిస్టేబుల్‌కు మామిడి రమేష్, అర్సం సాయికుమార్, పసులాది నాగారాజు, ఎంటి సురేష్‌లు ఎంపికవడం పట్ల శుక్రవారం రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ తిప్పని నాగేందర్‌లతో కలిసి సీఎం కేసీఆర్ మంత్రి హరీష్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తమది నిరుపేద కుటుంబం కాగా మంత్రి హరీష్‌రావు ఉచిత కానిస్టేబుల్ శిక్షణ ద్వారా కష్టపడి కానిస్టేబుల్‌గా ఎంపికవడం పట్ల తమ కుటుంబంలో ఆనందాలు నిండాయన్నారు. మంత్రి హరీష్‌రావు అందించిన ఉచిత కానిస్టేబుల్ శిక్షణ తమకు మనోధైర్యాన్ని కల్పించిందన్నారు. అనంతరం కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులకు గ్రామస్తుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు గుడికందుల శ్రీనివాస్, లకిడె రాజు, నాగారపు కృష్ణ, రాజయ్య, రాజేశం యువతీ యువకులు పాల్గొన్నారు.

## రేపు జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : తెలంగాణ ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఈనెల 8న ఆదివారం జరిగే ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో వారు ముదిరాజ్ సంఘం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో యావత్ ముదిరాజ్ సమాజం ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజ్‌ల జనాభా ప్రకారం మా హక్కులు మాకు కావాలని, రాజకీయంగా బిఆర్ఎస్ పార్టీ ఒక ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా ముదిరాజ్‌లను చిన్నచూపు చూసిందన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించకుండా చిన్న చూపు చూసిందన్నారు. బిసిడి నుండి బీసిఏలోకి మమ్మల్ని చేర్చే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈనెల 8న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభకు ముదిరాజ్‌బంధువులంతా హాజరై సభవను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరి శంకర్ ముదిరాజ్, మల్యాల బాలరాజు ముదిరాజ్, రాఘవాపూర్ నర్సింహ, మాజీ ఎంపిటిసి కనకయ్య, నర్సింలు, తాటికొండ శ్రీనివాస్, బొడ్డు సునీల్, మోతుకు శ్రీనివాస్, మండల హరికిషన్, చిప్పరి సుదర్శన్, యాదగిరి, రాజు, గట్టయ్య పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

- కిష్టంపేట సర్పంచ్ కర్నాకర్



కొమురవెల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామ మున్నూరుకాపు సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్ చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామం మున్నూరుకాపు కులస్తులు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెరాస పార్టీకి అండగా ఉంటామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్టంపేట గ్రామం, మున్నూరుకాపు కులస్తులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధనకై 11న బంద్‌కు పిలుపు



కొమురవెల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్): చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటాలు ఆపమని మండల జేఏసి అధ్యక్షులు పబ్బోజు రాములుచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో వారు మాట్లాడారు. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిన్ చేయాలని, ఎన్నో ఉద్యమాలు చేస్తున్నా ఇందులో భాగంగా అక్టోబర్ 11న చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల సంపూర్ణ బంద్‌కు ప్రజలందరూ సహకరించాలని జేఏసి కో చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కొమురవెల్లి మండల జేఏసి అధ్యక్షులు పబ్బోజు రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బంద్‌కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. బంద్‌లో ప్రజలందరూ స్వయంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిదంగా చేర్యాలలో మధ్యాహ్నం 12 గంటలకు గాంధీ సెంటర్ నుండి వీరభద్ర సినామా టాకీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసి నాయకులు, అందె అశోక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, జెడ్పిటిసి లింగంపల్లి కనకరాజు, గీస లింగం, నాగమల్ల శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల నెరవేర్చిన సీఎం కేసీఆర్



కొండపాక, అక్టోబర్ 06, (మనం న్యూస్): నిరుపేదల సొంతింటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చాడని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరి సర్టిఫికేట్‌లు, దసరా పండుగకు ప్రభుత్వం అందించిన చీరలను యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు స్థానిక సర్పంచ్ కర్ర లక్ష్మితో కలిసి పంపిణీ చేశారు. నిరుపేదల కోసం తిప్పారంలో 105 ఇండ్ల మంజరు చేస్తూ ప్రభుత్వం అందించిన సర్టిఫికేట్‌లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కులాలను అన్ని మతాలను గౌరవిస్తూ పండుగలకు పేద ప్రజల కోసం రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలకు బట్టలు పంపిణీ చేస్తున్నారన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం యువకులకు కేసీఆర్ క్రీడా కిట్లు అందించి యువకులను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణాకర్, గ్రామప ఆర్టీ అధ్యక్షులు కోరె చరణ్, షాబుద్దీన్ పాల్గొన్నారు.

## ఉమ్మడి కొండపాక మండల బీజేవైయం అధ్యక్షులుగా స్వామి



కొండపాక, అక్టోబర్ 06, (మనం న్యూస్): ఉమ్మడి కొండపాక మండలం బీజేవైయం అధ్యక్షులుగా మేదినీపూర్ గ్రామానికి చెందిన దాసరి స్వామిని నియమించినట్లు మండల అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాసరి స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా బీజేవైయం అధ్యక్షులు బొంగోని సురేష్, మండల ఇంచార్జ్ కుడిక్యాల రాములు, మండల అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# వరంగల్ తూర్పులో నిలిచేది గెలిచేది నన్నపునేని

- నన్నపునేని నరేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి
- వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదంతో నరేందర్ మరోమారు ఎమ్మెల్యేగా గెలుపొందుతారు
- వరంగల్ తూర్పు సంక్షేమ సభలో మంత్రి కేటీఆర్

వరంగల్, అక్టోబర్ 06, (మనం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర ఐటి, మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం వరంగల్, హన్మకొండ, కాజీపేట పట్టణాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా వరంగల్‌లో జరిగిన సంక్షేమ సభలో మాట్లాడుతూ ఈ ఒక్కే ఒక్కరోజు 15072 మందికి సంక్షేమ పథకాలు అందించడం చాలా గొప్ప విషయం ఇంత గొప్పగా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే నరేందర్‌కు అభినందనలు తెలుపుతూ కేసీఆర్ బిఆర్ఎస్ అంటే సంక్షేమ ప్రతిపక్షాలు అంటే సంక్షోభం, దేశంలో 4016 పెన్షన్ ఇస్తున్న ఏకైక నాయకుడు కేసీఆర్ 4078 మంది వికలాంగులకు నేడు పెన్షన్ అందించడం జరుగుతుంది, విప్లవాత్మక పథకాలు పెట్టాలి అంటే దమ్ము ఉండాలి కేసీఆర్ నాయకత్వంలో గొప్ప పథకాలు అమలు అవుతున్నాయి 76 ఏండ్లలో దళిత బంధు, రైతు బంధు, ఇతర పథకాలు ఇవ్వాలి అనే ఆలోచన గతపాలకులు ఎందుకు రాలేదు నేడు ఏకకాలంలో 11 వందల దళిత బంధు అందిస్తున్నారు దళిత బంధు తీసుకుంటున్న అందరికి శుభాకాంక్షలు, నరేందర్ పట్టుబట్టి 2200 వందల డబల్ బెడ్ రూమ్ లు నిర్మించాడు నరేందర్ మీ స్వంతింటి కల నిజం చేస్తున్న సందర్భంగా అందరికి శుభాకాంక్షలు, మైనారిటీ బంధు, బిసి బంధు, పంట నష్టం ఇలా 930 మందికి నేడు సాయం అందబోతుంది అన్నివర్గాలను ఆదుకుంటున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలు మేనామామల షాదీముబారక్ కళ్యాణాలక్ష్మి అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు తూర్పు నియోజకవర్గంలో 737 కళ్యాణాలక్ష్మి, 44 షాదీముబారక్ ప్రజలకు అందిస్తున్నారు, ఇప్పటి వరకు13 న్నర లక్షల మందికి పెళ్ళి సాయం అందించడం జరిగింది. ఇళ్ళు కట్టి చూసి పెళ్ళి చేసి చూడు అంటారు డబ్బులు లేక ఇల్లు కట్టుకోలేని 3000 వేల మంది పేదలకు నేడు నియోజకవర్గంలో గహలక్ష్మీ అందించడం జరుగుతుంది, నేడు నియోజకవర్గంలో 3 వేల మందికి జీఓ 58,59 ద్వారా పట్టాలు అందిస్తున్నామన్నారు.



### కేసీఆర్ అంటేనే సంక్షేమం ....

పులిని చూసి నక్క వాటా పెట్టుకున్నట్టు కేసీఆర్ ని చూసి కొందరు భయపడుతున్నారు, 6 దశాబ్దాలు పాలించిన నాయకులు కరెంట్ ఎందుకు ఇవ్వలేదు, సంక్షేమ పథకాలు ఎందుకు ప్రవేశ పెట్టలేదు, త్రాగునీరు, సాగునీరు ఎందుకు ఇవ్వలేదు ఎన్నికలు రాగానే ఆగం కావద్దు, నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అన్న రోజుల నుండి నేను పోతా అనే చందంగా మారింది పరిస్థితి నేడు నియోజకర్గంలో దేశంలోనే అతిపెద్ద 24 అంతస్తులు హాస్పిటల్ నిర్మిస్తున్నాం, కొందరు ఒక్క ఛాన్స్ అని మాట్లాడుతున్నారు 11 సార్లు ఛాన్స్ ఇచ్చారు అయినా ఏం చేశారు, 73 వేల కోట్లు రైతు బంధు అందించిన గొప్ప నాయకులు కేసీఆర్, తెలంగాణ రాకముందు ఎట్లా ఉంది ఇప్పుడు ఎట్లా ఉంది అనేది మీ కళ్ళముందు ఉంది, తెలంగాణ రాకముందు పెన్షన్ ఎంత ఇప్పుడు ఎంత ? 10 రెట్లు పెన్షన్ పెంచిన నాయకుడు కేసీఆర్, గత పాలకులు రైతులకు 6 గంటల కరెంట్ అన్నారు కనీసం 3 గంటలు కూడా ఇవ్వలేదు వచ్చేది కేసీఆర్. ప్రభుత్వ సహకారంతో నరేందర్ 18 సంఘాలకు నేడు స్థలం అందిస్తున్నారు ఓట్ల కోసం గంగిరెద్దులా నేడు మన ముందుకు వస్తారు అట్లాంటి వాళ్ళను తిరస్కరించండి ఎల్లవేళలా మీతో ఉన్న నరేందర్‌ను ఆశీర్వదించండి, కరోనా టైంలో ప్రజలకు ఎంతో సేవ చేసాడు కింది స్థాయి నుండి వచ్చిన నరేందర్‌ను గొప్పగా ఆశీర్వదించండి కార్పొరేటర్, మేయర్ అయ్యి ఎమ్మెల్యే అయ్యిండు మళ్ళీ ఎమ్మెల్యేగా ఆశీర్వదించమని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఒక నిరుపేదను ఇంత గొప్ప అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు పాదాభివందనం ఎన్ని అవమానాలు ఎంత కృష్టం వచ్చినా నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్ట తూర్పు ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు ఇలా అన్ని ప్రాంతాలను గొప్పగా మార్చాము వరద ముంపుకు గుర్రైయ్యే ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డక్ట్ నిర్మాణం చేసాము తూర్పు ప్రజలకు సేవ చేయడం నా అదష్టం భావిస్తున్నారు నాకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పాదాభివందనం చేస్తున్నానన్నారు. నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరినీ కాపడుకుంటా, నన్ను నమ్మిన 90 శాతం నిరుపేద ప్రజలను తల దించుకునే విధంగా చేయను వారందరీ గౌరవాన్ని పెంచే విదంగా పని చేస్తానన్నారు. పొలిటికల్ లెజెండ్ రాజకీయాల్లో తండ్రికి తగ్గ తనయుడు రామన్న ఆశీర్వాదంతో గొప్పగా అభివృద్ధి చేస్తున్నాం నియోజకవర్గంలో ఉపాది అవకాశానికి కంపెనీలు నెలకొల్పాలి నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి కృషి చేస్తున్నా నియోజకవర్గంలో షాదీఖానతో పాటు అన్ని వర్గాలకు గొప్పగా భవనాలు నిర్మిస్తున్నాం తెలంగాణ తెచ్చుకున్న తరవాత నియోజకవర్గాన్ని గొప్పగా అభివద్ధి చేస్తున్నాం ఎన్ని అవమానాలు ఎంత కష్టం వచ్చినా నియోజకవర్గాన్ని అగ్రభాగాన నిలబెట్టిన. నేడు ఏకకాలంలో 15 వేల మందికి లబ్ధి చేకూరుతుంది ఒక నిరుపేద బిడ్డకు అవకాశం కల్పిస్తే నిరుపేదలకు తోడ్పాటును అందించి వారికి బాసటగా నిలిస్తున్న నియోజకవర్గానికి ఏది అడిగితే అది ఇచ్చి అభివద్ధికి ఎల్లవేళలా అండగా ఉన్న మంత్రి కేటీఆర్‌కి కతజ్ఞతలు, నా వ్యక్తిగత స్వార్థం కోసం ఏనాడు అడగను నియోజకవర్గ ప్రజలకోసం పాటుపడతా నన్ను ఆశిర్వదించండి అని ప్రజలను కోరారు.

## ఉప్పరపల్లిలో కళాకారుల ప్రదర్శన



వరంగల్ కల్చరల్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లిలో తెలంగాణ సాంస్కతిక సారధి టీం లీడర్ గొలుసుల రంజిత్ ఆధ్వర్యంలో కళాకారుల ప్రదర్శన అత్యంత వైభవంగా జరిగింది ప్రభుత్వ పథకాలను వివరిస్తూ తెలంగాణ సాంస్కతిక సారథి కళాకారులు తమ ఆటల పాటలతో గ్రామ ప్రజలను ఆనందపరిచారు గ్రామంలో ఉన్నటువంటి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకొని ఓటరు ఐడి కార్డులను పొందవలసిందిగా వారు తెలిపారు ఓటు హక్కును తప్పనిసరిగా అందరూ వినియోగించుకోవాలని తమ పాటలు రూపంలో ప్రజలకు విన్నవించారు గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను ఎప్పటికప్పుడుగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ గొలుసుల రంజిత్, బరిగల వెంకటేశ్వర్లు, బరిగల బాబు, ఇజ్జగిరిగణేష్,మోరేసంపత్,కుమారస్వామి,ఏ కుమార్ పాల్గొన్నారు.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

- ఆదివాసి సీనియర్ రాష్ట్ర నేత పూనెం సాయి దొర డిమాండ్



వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే బెయిల్‌పై విడుదల చేయాలని శుక్రవారం నాడు ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు. పూనేం సాయి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పని చేసిన సమయంలో ఆదివాసులకు షెడ్యూల్ ఏరియాలో అడవిని నీటిని భూమిని నమ్ముకుని బ్రతుకుతున్నారని, ఆదివాసుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ రోజుల్లో జీఓ 275 అమలు చేసి షెడ్యూల్ ఏరియాలో ఆదివాసీలే టీచర్లు, అంగన్వాడి టీచర్లుగా, విఆర్ఓ, ఏఎన్ఎం గా నియమించిన ఘనత తెలుగుదేశం పార్టీకే ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమ యంలో జన్మభూమి కార్యక్రమాలు ఎంతో గణనీయంగా చేశారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో 275 జీఓ ప్రకారంగా దాని అనుసరించుకొని 3 జీఓ తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాజకీయంగా చంద్రబాబు నాయుడు ఎదురుకొలేక ఎలా అక్రమ కేసుల్లో ఇరికించరని ఎదుగుదల మరువలేక మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చేస్తారని, చీఫ్ మినిస్టర్‌ని అరెస్ట్ చేయాలంటే ముందస్తు నోటీసులు పంపించాలని ఆయన అన్నారు. స్వర్గీయులు నందమూరి తారక రామారావు దయవల్ల ఆదివాసీలకు ఉమ్మడి రాష్ట్రంలో టీచర్ పోస్టులు. అంగన్వాడి ఏఎన్ఎం అన్ని పోస్టు ఆదివాసులకే వచ్చాయని మరోసారి ఆయన గుర్తు చేశారు.

## చర్చి నిర్మాణానికి రూ.లక్ష విరాళం



నర్మెట్ట, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మండల కేంద్రంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి రెండవ అంతస్తు నిర్మాణానికి గాను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అందించిన లక్ష రూపాయల విరాళాన్ని ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి శుక్రవారం పాస్టర్ దేవదానం కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అభివృద్ధిని చేపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి గౌస్, నర్మెట్ట సర్పంచి ఆమెడపు కమలాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్, నాయకుడు గడపురం శశి తదితరులు పాల్గొన్నారు.

## సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



వరంగల్ రూరల్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : సకల జనుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసీఆర్ పరిపాలన కొనసాగుతున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం దామెర మండల కేంద్రంలో రూ 2 కోట్ల 13 లక్షలతో నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయం, రూ 20 లక్షలతో మహిళ భవనాన్ని ప్రారంభం చేశారు.

### పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ ...

మార్చి నెలలో కురిసిన అకాల భారీ వర్షాలకు పంట నష్టపోయిన 1583 మంది రైతులకు గాను రూ 1 కోటి 36 లక్షలకుపైగా విలువచేసే నష్టపరిహారం చెక్కులు స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పంపిణీ చేశారు. రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఏనాడూ గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం చెక్కులు ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. రైతు పక్షపాతి,రైతుల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. అందుకే గత ప్రభుత్వాలు వ్యవసాయం దండగ అంటే, రైతులకు అండగా నిలిచి వ్యవసాయం పండుగల నిర్వహించేలా చేసిన ఘనత సిఎం కేసీఆర్ దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా గారే జయరాజ్



పర్వతగిరి, అక్టోబర్ 06, (మనం న్యూస్) : నేషనల్ హ్యూమన్ రైట్స్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) కమిటీ వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా గారే జయరాజ్‌ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్, నేషనల్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా మొగుళ్ళ భద్రయ్య తెలిపారు. ఈ మేరకు వరంగల్‌లో జరిగిన ఎన్‌హెచ్‌ఆర్‌సి సమావేశంలో ఈ నియామక పత్రాన్ని జయరాజ్ కు అందజేశారు. పర్వతగిరి మండల ఇంచార్జిగా కమిటిలో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు గాను జిల్లా జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగిందని మొగుల్ల భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా గారే జయరాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ కమిటీ నియమ నిబంధనల మేరకు పనిచేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మాంచలక్క భాస్కర్, లక్ష్మి వరంగల్ జిల్లా నాయకులు బానొత్ జవహర్‌లాల్, మురళికష్ణ, కోమట్ల శ్రీను, హ్యూమన్ రైట్స్ కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే



వరంగల్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : హనుమకొండ, వరంగల్ తూర్పు నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన, ప్రారంభోత్సవాల సందర్భంగా విచ్చేసిన మంత్రి కేటీఆర్‌ని హన్మ కండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కలిసి ఘన స్వాగతం పలికారు.

## మండల అభివృద్ధిపై చెన్నారావుపేట నడిబొడ్డున చర్చకు సిద్ధం

- శంకుస్థాపనలు కాదు..పూర్తి చేసి చూపిస్తాం
- పని చేసే నాయకుడు ఎవరో..మాటలు చెప్పే నాయకుడెవరో ప్రజలకు తెలుసు
- సబ్జెక్ట్ మీద మాట్లాడడం చేతకాక..ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు



చెన్నారావుపేట, అక్టోబర్ 06, (మనం న్యూస్) : చెన్నారావుపేట మండల అభివృద్ధి విషయంలో మండల కేంద్ర నడిబొడ్డున చర్చకు సిద్ధమని బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపిపి కంది కష్ణారెడ్డి కాంగ్రేస్ నాయకులకు సవాల్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురువారం జరిగిన కాంగ్రేస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొంతి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత అయిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేశారని వాటిని ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలు వస్తున్నందునే ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారని మాట్లాడడం తగదని ఎమ్మెల్యేగా గెలిచినప్పడి నుండి ఈ మండల అభివృద్ధికి ఎమ్మెల్యే విశేషంగా కృషి చేశారని, మండలంలోని అన్ని గ్రామాల్లో లింక్ రోడ్లు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు, బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యేదేనని అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రం నుండి ఖానాపురం మండలానికి వెళ్ళే దారిలో ఈ ప్రాంత రైతుల, ప్రజల కోరిక అయిన మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు తీసుకొచ్చి రైతులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారని దానిని కూడా మీరు వక్రీకరిస్తున్నారంటే మీ రాజకీయ పరిజ్ఞానమేంటో ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు. మీలాగా మాటిచ్చి తప్పించుకునే మనసత్వం మా నాయకుడికి లేదని ఇచ్చిన మాట ఎన్ని కష్టాలైనా నెరవేర్చే నేత మా నాయకుడికి సొంతం అని, శంఖుస్థాపనలకే పరిమితం కాదని పనులు పూర్తి చేసి చూపిస్తామని అన్నారు. ఎన్నికల్లో ఓడిపోయి నాలుగేళ్లు ప్రజలకు దూరంగా ఉన్న మీరు ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాదయాత్రల పేరుతో ప్రజల దగ్గరకు వచ్చి మీరు ఏం చేశారో చెప్పి రాబోయే రోజుల్లో ఏం చేస్తారో చెప్పాలని కానీ మా నాయకుడి పట్ల ఇష్టానుసారంగా మాట్లాడడం తగదని, ప్రజాస్వామ్య దేశంలో పద్ధతిగా మాట్లాడే నాయకులను ప్రజలు గౌరవిస్తారని మాజీ ఎమ్మెల్యే తెలుసుకోవాలని, సబ్జెక్ట్ మీద మాట్లాడలేక మాజీ ఎమ్మెల్యే దూషిస్తూ మాట్లాడుతున్నారని, పని చేసే నాయకుడేవరో. మాటలు చెప్పేవారెవరో మండల ప్రజలకు పూర్తిగా తెలుసునని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ మండలం నుండి పెద్దికి ఎవరూ ఊహించని మెజార్టీ మండల ప్రజలు అందివ్వబోతు న్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పి కో-ఆప్షన్ సభ్యులు ఎండి రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జెడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, యువ నాయకులు కంది కష్ణ చైతన్య రెడ్డి, ఎంపిటిసిలు దారావతు శ్రీను, గుండాల మహేందర్, గట్ల కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తెలంగాణ పల్లెలు

- అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ
- వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్



హసన్‌పర్తి, అక్టోబర్ 06, (మనం న్యూస్) : తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత ఆదర్శ గ్రామాలుగా తెలంగాణలోని పల్లెలు నిలిచాయని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. శుక్రవారం హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్, మడిపల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అను గుణంగా సమీకత అభివృద్ధి, సబ్బండ వర్గాల సంక్షేమమె లక్ష్యంగా అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు పోతున్నామని తెలిపారు. తెలంగాణ సంస్కతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ప్రతి ఆడబిడ్డ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ కానుకగా ప్రతి ఆడబిడ్డకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. మడిపల్లి, అనంతసాగర్ గ్రామాలలో చేపట్టిన 12 కోట్ల 70 లక్షల వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆరూరి రమేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆడపడుచులకు స్పోర్ట్స్ కిట్టు, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు వాటర్ బాటిల్, టిఫిన్ బాక్స్, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతసాగర్ గ్రామ సర్పంచ్ బండ అమిత జీవన్ రెడ్డి, ఎంపీపీ కేతపాక సునీత రాజు, జెడ్పిటిసి రేణిగుంట్ల సునీత, మల్లారెడ్డిపల్లి పిఏసిఎస్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, ఎంపీడీవో రామకష్ణ, వైసీపీ బండ రత్నాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బండి రజని కుమార్, మండల రైతు బంధు కోఆర్డినేటర్ ఆంచూరీ విజయ్ కుమార్, ఎంపీటీసీ ఇంద్రయ్య, కుల సంఘాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ జన్మనిస్తే డాక్టర్లు పునర్జన్మని ఇచ్చారు

- బ్రెయిన్ ట్యూమర్ తొలగింపులో కొత్త అధ్యాయం
- నావిగేషన్ న్యూరో మోనిటరింగ్ ద్వారా ట్యూమర్ తొలగింపు
- జనగామ వాసికి యశోద ఆసుపత్రి డాక్టర్లు అరుదైన శస్త్ర చికిత్స
- న్యూరో సర్జన్ డాక్టర్ ఎస్ కిరణ్




జనగామ, అక్టోబర్ 6, మనం ప్రతినిధి : గత కొన్ని రోజులుగా బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న జనగామ జిల్లా వాసుకి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన డాక్టర్ల బందం అరుదైన శాస్త్ర చికిత్స చేసి ఆ వ్యక్తికి పునర్జన్మను ఇచ్చారు. బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సలో భాగంగా సరికొత్త న్యూరో నావిగేషన్, న్యూరో మానిటరింగ్ అనే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నావిగేట్ చేస్తూ ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ సహాయంతో క్లిష్టమైన నాడీ నిర్మాణాల వ్యవస్థ దెబ్బతినకుండా ట్యూమర్ ను పూర్తిగా తొలగించామని సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్ తెలిపారు. జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్లో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి డాక్టర్ల బందం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కిరణ్ కుమార్ పూర్తి వివరాలు వెల్లడించారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన బండ మహేష్ కు గత కొద్దిరోజుల క్రితం ఫిట్స్ రావడంతో వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ఆస్పత్రి యాజమాన్యం చికిత్సలు చేసి బ్రెయిన్ లో అత్యంత ప్రమాదకరమైన ట్యూమర్ ఉందంటూ డాక్టర్లు తెలపడంతో వెంటనే హైదరాబాద్ లోని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి తరలించారు. యశోద ఆసుపత్రి డాక్టర్ల బందం మహేష్ ను మరోసారి స్కానింగ్ చేసి బ్రెయిన్ కాండం వరకు ట్యూమర్ వ్యాపించి ఉందని నిర్ధారించుకున్నారు. దీంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి సీనియర్ న్యూరో సర్జన్ డాక్టర్ ఎస్ కిరణ్, న్యూరో అనస్తీసియా డాక్టర్ విశ్వనాథ్ వైద్య బందం మహేష్ తలలో ఉన్న బ్రెయిన్ ట్యూమర్‌ను తొలగించేందుకు జిపిఎస్ తో పోల్చబడినటువంటి నావిగేషన్ న్యూరో మానిటరింగ్ అనే సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ నాడి నిర్మాణాల వ్యవస్థ దెబ్బ తినకుండా విజయవంతంగా ట్యూమర్‌ని తొలగించామని ప్రస్తుతం పేషెంట్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ విజయవంతమైన ఫలితం కోసం ఆధునిక విధానాలను ఉపయోగించి మహేష్ శస్త్ర చికిత్సలో రిస్కులు తగ్గించామని మొత్తం విధానాలను సమగ్ర పరచడంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆధునిక సౌకర్యాలు రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ సీనియర్ మేనేజర్ వెంకటాద్రి, అసిస్టెంట్ మేనేజర్ నరేష్ పాల్గొన్నారు.

## గ్రామాలకు క్రీడా సామాగ్రి పంపిణీ



దౌల్తాబాద్, అక్టోబర్ 06, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలో గల క్రీడా ప్రగణాలు వున్న అన్ని గ్రామాలకు క్రీడా సామాగ్రి అందించారు. వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాష్టంలో వున్నా అన్ని గ్రామాలకు క్రీడాప్రాంగణాలు నిర్మించి క్రీడాకారులకు సామాగ్రిని అందిచడం చాలా సంతోషకరమైన విషయం అలాగే క్రీడాకారులు మరియు క్రీడాఅభిమానులకు ఈ అవకాశని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్ వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి జడ్పీటీసీ కోట్ల మైపాల్, ఎంపీడీఓ తిరుమల స్వామి ఆయా గ్రామాల సెక్రెటరీలు సర్పంచ్‌లు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పట్లూర్‌లో బతుకమ్మ చీరలు, క్రీడా సామాగ్రి పంపిణీ



మర్పల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్): మండల పరిధిలోని పట్లూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇందిర అశోక్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు మరియు యువకులకు క్రీడా సామగ్రి మర్పల్లి ఎంపీపీ బట్టు లలిత రమేష్, జడ్పీటీసీ పబ్బే మధుకర్ చేతుల మీద పంపిణి చేయడం జరిగింది. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము ఏర్పాటు చేసిన తరువాత తెలంగాణలో అన్ని పండుగలు ముఖ్యమంత్రి కెసిఆర్ గారి ఆధ్వర్యంలో గొప్పగా నిర్వహించడం జరుగుతుంది ప్రత్యేకంగా బతుకమ్మ పండుగకు ఆడపడుచులకు చీరలు ఇచ్చి గౌరవించడం ఆనందకరమైన, గర్వించదగ్గ విషయం సర్పంచ్ ఎంతో కష్టపడుతూ పట్లూరు గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు అని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ కెసిఆర్ గారు మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ మహిళల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారు అని అన్నారు. పట్లూరు గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న ఎమ్మెల్యే గారికి ఎంపీపీ గారికి జడ్పీటీసీ గారికి ప్రజా ప్రతినిధులకు అధికారులకు ధన్యవాదలు తెలిపారు సర్పంచ్ ఇందిరా అశోక్. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సోహెల్ షరీఫ్, ఉప సర్పంచ్ మోహిజ్ గారు, ఎంపీడీఓ రాజమల్లయ్య నాయకులు పార్టీ అధ్యక్షులు జి. అశోక్, జీపీ మెంబర్స్ బాలేష్ , సునీల్ ఖజా, చావున్ నర్సిములు, ప్రభు, అరుణ్, ఫిరోజు, మల్లేశం, సుభాష్, బాసీత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడిపై కేసు నమోదు

- కోర్టుకు హాజరుపరిచిన సిఐ ఏ.రాములు



కోడంగల్, అక్టోబర్ 06, (మనం న్యూస్): మానసిక వికలాంగురాలును మానభంగం చేసిన వ్యక్తిపై కేసునమోదు చేసి, కోర్టుకు హాజరు పరిచినట్లు కోడంగల్ సర్కిల్ ఇనిస్పెక్టర్ ఆఫ్ పోలీసు ఏ. రాములు తెలిపారు. కోడంగల్ మండలంలోని చిన్న నందిగామ గ్రామానికి చెందిన మహ్మద్ అబ్దుల్ (20) తండ్రి పింజరి ఉస్మాన్ అనే ముస్లిం యువకుడు అదే గ్రామానికి చెందిన మానసిక వికలాంగురాలిని అత్యాచారం చేశాడని, బాధితురాలు తల్లి ఫిర్యాదు మేరకు నిందితుడు మహ్మద్ అబ్దుల్ ను విచారించి, శుక్రవారం రోజు అతనిపై క్రైం నం బర్ 144/2023 యు/ఎస్ 376 (2)(ఎల్) కింద కేసునమోదు చేసి, కోర్టుకు హాజరుపరిచారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు సన్మానం



కోడంగల్, అక్టోబర్ 06, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగాల్లో స్థానం సంపాదించుకున్న యువకులను యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవా రం రోజు నియోజకవర్గ పరిధిలో నిపో లేపల్లి గ్రామంలో ఘనంగా సన్మానించారు. పోలేపల్లి గ్రామానికి చెందిన బెర్యాటీ చంద్రప్రకాశ్, మరో గ్రామానికి చెందిన నిమ్మలి ధనుజ్‌లను పూలదండ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, విద్యావంతులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మన్నె బస్వరాజ యాదవ్, పీరం పల్లి శ్రీనివాస్ యాదవ్, మన్నె నరేష్ యాదవ్, గొర్రె పెంపకం దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దిడ్డి వెంకటేష్, పుర్ర వెంకటయ్య యాదవ్, డా'పూర్ణచంద్ యాదవ్, మునికుమార్ యాదవ్, చంద్ర శేఖర్ యాదవ్, దిడ్డి గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి

- రాష్ట్ర ప్రభుత్వం పాలనలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్ర సమాచార, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- తాండూరులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు





తాండూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో వేగంగా అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ పి. మహేందర్ రెడ్డి అన్నారు.. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డితో కలిపి పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మంత్రి మహేందర్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.రూ.2 కోట్లతో బీసీ భవన్‌కు శంకుస్థాపన. రాజీవ్ కాలనీ సమీపంలో రూ. 2.35 కోట్లతో హిందూ, ముస్లింల స్మశాన వాటికలకు శంకుస్థాపన, వికారాబాద్ – తాండూరు రోడ్డు మార్గంలో రూ. 16 కోట్లతో స్టోమ్ వాటర్ డ్రైన్యుకు శంకుస్థాపన. అంతారంలో రూ. 12.26 కోట్లతో 12 ఎకరాల్లో ఆటోనగర్ కు శంకుస్థాపన, రూ.2 కోట్లతో బంజార భవన్, క్రిస్టియన్ భవన్‌లకు శంకుస్థాపన, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఆదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన, ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద నీటి సరఫరా మెరుగు పథకానికి శంకుస్థాపన, పాత తాండూరులో రూ. 74 కోట్లతో చేపట్టే రైల్వే అండర్ బ్రిడ్జికి శంకుస్థాపన, పాత తాండూరులోని మైనార్టీ భవనానికి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని వి. దంగా సీఎం కేసీఆర్ అభివృద్ధిని చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి విషయంలో తెలంగాణ సర్కారు అండగా నిలుస్తోందన్నారు. తాండూరులో పెండింగ్‌లో ఉండి పోయిన రైల్వే బ్రిడ్జి ప్రారంభం, ఆటో నగర్, బీసీ భవన్, బంజార భవన్, క్రిస్టియన్ భవన్ లు ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు ప్రజలకు ఇచ్చిన హామిలతో పాటు అడగని అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నామన్నారు. పాత తాండూరు రైల్వే బ్రిడ్జి, బీసీ భవన్, బంజార, క్రిస్టియన్ భవన్‌లతో అన్ని వర్గాల అభివృద్ధికి ప్రాధాన్యమివ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపును, హ్యాట్రిక్ సర్కారును ఎవ్వరు ఆపలేరన్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, తాండూరు ఎంపీపీ అనితా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల నర్సింలు, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ వీణ శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల రత్నమాల నర్సింలు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్లు నీరజాబాల్ రెడ్డి, సంగీత ఠాకూర్, విజయాదేవి, బంటారం లావణ్య, బోంబీనా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ (నయాం), మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్, వైస్ చైర్మన్ పటేల్ ఉమాశంకర్, అంతారం సర్పంచ్ రాములు, అంతాంతం తాండా సర్పంచ్ సావిత్రిబాయి, ఎంపీటీసీ శాంతు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్, బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, వికారాబాద్ జిల్లా అధ్యక్షురాలు, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, మహిళ అధ్యక్షురాలు జ్యోతి, బస్సు, పార్టీ నాయకులు, ఆయా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు సమీకృత భవన నిర్మాణం

తాండూరులో బీసీలకు సమీకృత(ఇంటిగ్రేటెడ్) భవన నిర్మాణం చేపట్టడంతో వారి కల సాకారమవుతోందని రాష్ట్ర సమాచార, గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం రూ. 2 కోట్ల వ్యయంతో బీసి సమీకృత భవన నిర్మాణంకు మంత్రి, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. హైదరాబాద్ రోడ్డు మార్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వెనుక భాగంలో బీసీ భవన్ నిర్మాణంకు 2 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ స్థలంలో ఆధునిక హంగులతో బీసీ సమీకృత భవనంను నిర్మించాలని సంకల్పించారు. గత కొద్ది కాలంగా బీసీ సమీకృత భవనం కొరకు బీసీ సంక్షేమ సంఘం డిమాండ్ చేస్తోంది. తాజాగా బిసి భవన్‌కు భూమి పూజ చేసే కార్యక్రమంకు బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కన్వీనర్ రాజ్ కుమార్ నేతృత్వంలో భారీ ఎత్తున తరలివచ్చి మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం జరిగిన బీసీ భవన్ భూమిపూజ కార్యక్రమంలో బిసి సామాజిక వర్గాలకు చెందిన నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ స్వప్న పరిమళ్, వైస్ చైర్మన్ దీపానర్సింలు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ వీనా శ్రీనివాస్ చారీ, పార్టీ నేతలు కరణం పురుషోత్తంరావు, సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారీ, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సంగీతా ఠాకూర్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, జిల్లా అధ్యక్షురాలు, పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, పట్టణ అధ్యక్షురాలు జ్యోతి, సోషల్ మీడియా ఇంచార్జ్ బస్సు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో ప్రతి పథకం పేదలకు మేలు

- వికారాబాద్ జిల్లాలోని 371 పాఠశాలలను రూ .109 కోట్లతో ఆధునీకరణ
- జిల్లాలో 92 వేల మంది విద్యార్థులకు సీఎం అల్పాహారంమన ఊరు
- మనబడి పథకంతో స్వరూపం మారిపోతోంది మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



వికారాబాద్, అక్టోబర్ 06, (మనం ప్రతినిధి) : సిఎం కేసీఆర్‌ది పేదల పక్షపాతి ప్రభుత్వమని, ప్రతి పథకం పేదలకు అంకితమని, ఎవరు ఎన్ని మాట్లాడినా వచ్చే ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే వస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ లోని శివారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్, ఎంపీపీ చంద్రకళ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రంలో 27,147 పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకం అమలు జరుగుతుండగా, 23 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకంతో మేలవుతుందని చెప్పారు. వికారాబాద్ జిల్లాలో 1051 పాఠశాలలోని 92 వేల మంది విద్యార్థులకు సీఎం అల్పాహారం అందనుందన్నారు. మన ఊరు మనబడి పథకంతో పాఠశాలల స్వరూపం మారిపోయి విద్యా హబ్బుగా తెలంగాణ అవతరిస్తుందని మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడించారు. వికారాబాద్ జిల్లాలో 4 పాఠశాలల్లో 602 మంది విద్యార్థులకు అల్పాహార పథకం ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు.గతంలో పాలకుల నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థను సీఎం కేసీఆర్ ప్రక్షాళన చేస్తున్నారన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని 371 పాఠశాలలను రూ. 109 కోట్లతో ఆధునికరిస్తున్నామన్నారు. మధ్యాహ్న భోజన పథకం గతంలో 9 తరగతి వరకు ఉండేది. ఇప్పటినుండి 9,10 తరగతుల విద్యార్థులకు కూడా సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నామని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- గడపగడపకు కాంగ్రెస్ అమలు చేసిన అరు గ్యారంటీలను వివరిస్తూ
- ప్రతి పేదవారికి ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే
- తెరాస నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దు
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రాంరెడ్డి



మర్పల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మండల పరిధిలోని బుచన్ పల్లి గ్రామంలో శుక్రవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చెపటడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బక్కపోల్ల వెంకట్ రాంరెడ్డి అన్నారు ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించడం జరిగిందన్నారు అదేవిధంగా రబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గతంలో ఇల్లులేని పేదలకు ఇండ్లు ఇచ్చిన ఘనత కూడా చూశాం ఏకకాలంలో రుణమాఫీ,పొడు భూములకు పట్టలిచింది కాంగ్రెస్ పార్టీది అని ఇప్పుడు కూడా మనం అధికారంలోకి ఒస్తున్నం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, మహా లక్ష్మి పథకం కింద ప్రతి రెండు వేయిల అయిదు వందలు, అయిదు వందలకే వంట గ్యాస్, రైతు బరోసా, గృహ జ్యోతి, కింద రెండు వందల యూనిట్ల వరకు ఉచితం ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, ఆరోగ్యశ్రీ పథకం ఈ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది తెరాస వాళ్ళవి అన్ని మయమటలే తొమ్మిది ఎండ్లల్లలో చేసిందేమీ లేదన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎక్కలి నర్సింలు, ప్రధాన కార్యదర్శి అశోక్, యువ జన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందాడి విష్ణువర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బిచ్చి రెడ్డి, నర్సింహా రెడ్డి, రాములు, ప్రభుదాస్, వెంకట్ రెడ్డి, బలవంతు, నారాయణ, ఎల్ ప్రభాకర్ రెడ్డి, రాజు, పద్మారావు, మనయ్య, ఆనందం, పి. శంకర్, యస్ నర్సింలు, టి. రాజు, మైపాల్ రెడ్డి, విరాసేన రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, యు సుభాష్, యు. హరికృష్ణ, జగన్నాథ్, రమేష్ యువకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వికారాబాద్, అక్టోబర్ 06, (మనం ప్రతినిధి) : రైతులకు ఇబ్బంది కలగకుండా వారు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 2.88 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, రాష్ట్రంలోనే వికారాబాద్ జిల్లా పత్తి ఉత్పత్తిలో 5వ స్థానంలో నిలిచిందని అన్నారు. 2023-24 సీజన్ పత్తి కొనుగోళ్ల ప్రారంభం కానున్న దృష్ట్యా జిన్నింగ్ మిల్లుల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోళ్ళకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంకు అకౌంట్ ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి పత్తి మిల్లు వద్ద ముందస్తుగా తూకం యంత్రాల పనితీరును పరిశీలించుకోవాలని తూనికలు కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఫైర్ డిపార్ట్మెంట్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలీసు, రవాణా అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జిన్నింగ్ మిల్లుల వద్ద ఏర్పాట్లు చేసుకోవాలని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో రైతుల కోసం పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సారంగపని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, విద్యుత్, రవాణా, పోలీస్, వ్యవసాయ, ఇతర అధికారులు, ట్రేడర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో 5 షాపింగ్ కాంప్లెక్స్ వేలం

బషీరాబాద్, అక్టోబర్ 06, (మనం న్యూస్): బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో నిర్మించినటువంటి5 షాపింగ్ కాంప్లెక్స్ శుక్రవారం రోజు ఎంపీడీవో రమేష్ ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగింది వేలంలో ఆరుగురు సభ్యులు పాల్గొన్నారు. సెటర్ వన్ రాజు, లక్ష్మణ్ 2వ సెటర్, మూడవ సేటర్ అను ప్రసాద్, నాలుగవ సేటర్ కార్తీక్, ఐదవ సెటర్ శంకర్, ఇట్టిచేటర్లకు 33 నెలల గడువు, మరియు డిపాజిట్ లక్ష రూపాయలు చేయాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ షేర్ఖాన్ ఎంపిటిసి సురేష్, శ్రీధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇమామ్ ఐడి కొరకు దరఖాస్తులు చేసుకోండి

- ఎస్ ఎం గౌసన్



కోడంగల్, అక్టోబర్ 06, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రానికి చెందిన ముస్లిం ఇమా మ్‌లు ఐడి నంబర్ పొందుటకు దరఖాస్తు చేసుకోవాలి ఎస్.ఎం గౌసన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు హైదరాబాద్‌లోని హజ్ భవనం నాంపల్లికి ఉద యం 10 గంటల వరకు చేరుకొని, తమ దరఖాస్తులు సమర్పించాల న్నారు. ఐడి నంబర్ పొందుటకు తమయొక్క ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం మరియు మస్జిద్ మేనేజింగ్ కమిటీ లె టర్ హెడ్ తీసుకుని వెళ్ళాలని సూచించారు. ఇంతకు ముందు దరఖాస్తు చేసుకున్న వారు, మరియు దరఖాస్తు చేసుకోలేని వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కోటపల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్) : సంక్షేమ ఫలాలు అందించి ప్రజలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ ధ్యేయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శుక్రవారం కోటపల్లి మండలంలోని కరీంపూర్ గ్రామంలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, బతుకమ్మ చీరల పంపిణీ, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు చేయలేని అభివృద్ధిని తొమ్మిదేళ్ల పాలనలో 100 అభివృద్ధిని చేసిన ఘనత మన కేసీఆర్‌కు దక్కింది అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆయన గ్రామంలో బతుక మ్మ చీరలను పంపిణీ చేశారు 47 మంది ఆడబిడ్డల వివాహాల కు సంబంధించి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు కరీంపూర్, ఎన్కెపల్లి, బార్వద్, కొత్తపల్లి, గ్రా మాలకు సంబంధించి 550 మంది లబ్ధి దారులకు ఇళ్ల పట్టాల ను అందించడం జరిగిందన్నారు. కరీం పూర్ గ్రామంలో 45 లక్షల సిసి రోడ్ 20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవనా నికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి వైసీపీ ఉమా దేవి మండల పార్టీ అధ్యక్షులు అనిల్, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు వెంక టేశం, రైతుబంధు అధ్యక్షుడు సత్యం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు

సూర్యాపేట, అక్టోబర్ 06, మనం ప్రతినిధి: రాష్ట్రం సిద్ధించిన తర్వాత విద్యావ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ పథకం ద్వారా విద్యవస్థలో సమూలమైన మార్పులు జరిగాయని, డ్రాప్ ఔట్స్‌ను తగ్గించడమే కాక విద్యార్థులకు తల్లిలాగ అల్పాహార పథకం ప్రవేశ పెట్టి దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు ఏది అడిగిన అడకపోయిన సంక్షేమ పథకాలను అందరికి అందజేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని, కుటుంబ పెద్దగా ఉంటు తండ్రి వలె ఆలోచించి ఆ సంక్షేమ పథకాన్ని సిఎం కేసిఆర్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సిఎం అల్పహారం పథకంతో విద్యార్థుల కడుపు నింపడమే కాక, పనులకు వెళ్లే లక్షలాది మంది తల్లులకు ఆసరాగా నిలిచామన్నారు. విద్యార్థులకు అందించే బ్రేక్ ఫాస్ట్‌లో పోషకాలతో నిండిన ఆహార పథార్థాలు ఉండి వారికి శరీరానికి కావాల్సిన ప్రోటిన్లు, విటమిన్లు సమృద్ధిగా అందుతాయన్నారు. పథకాన్ని అమలు చేసి అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి అల్పహారాన్ని తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్, అధనపు కలెక్టర్ ప్రయాంక, జిల్లాగ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, డీఈఓ ఆశోక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, కమీషనర్ రామాంజుల రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు



తిరుమలగిరి, అక్టోబర్ 06, (మనం న్యూస్): మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్దులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మున్సిపాలిటి వైస్ ఛైర్మన్ ఎస్. రఘునందన్‌రెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ పాలిటి వైస్ ఛైర్మన్ రఘునందన్‌రెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, డాక్టర్ వందన, ఎంఈఓ ఐ. శాంతయ్య, పీఎస్‌ఏ ఛైర్మన్ పాలెపు చంద్రశేఖర్, మున్సిపాలిటి కౌన్సలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## సరైన రోడ్డు మార్గానికి నోచుకోని ఆత్మకూర్(ఎస్) తహసీల్దార్ కార్యాలయం

- వర్షం రాగానే పెద్ద పెద్ద గుంటలుగా ఏర్పడి, బురదమయంగా అధ్వానంగా
- తయారైన కార్యాలయానికి వెళ్లే రోడ్డు



ఆత్మకూర్(ఎస్), అక్టోబర్ 06, (మనం న్యూస్): మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా ఉండటం తోటి నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి మండల ప్రజలు, అధికారులు మరియు జిల్లా అధికారులు వారి యొక్క అవసరాల నిమిత్తం రాకపోకలు జరుపుతుంటారు. మెయిన్ రోడ్డు నుండి పోలీస్ స్టేషన్‌కి వెళ్లే దారి నుండి తహసిల్దార్ కార్యాలయానికి వేళ్లే దారి నుండి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లే దారిలో మట్టి రోడ్డు ఉండడం వలన వర్షం రాగానే బురదమయంగా మారి, నీరు నిల్వ ఉండి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి తహసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా అధికారులు కూడా సరైన రోడ్డు లేక రోజు కార్యాలానికి వచ్చేటప్పుడు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కార్యాలయం ఆవరణలో పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి నీరు నిల్వ ఉండటం తోటి అక్కడ దోమలు కూడా సంచరిస్తున్నాయి. ఎప్పుడు ఎటువంటి రోగాల బారిన పడతాము అని కార్యాలయానికి వచ్చే ప్రజలు మరియు అధికారులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే జిల్లా మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లడానికి నూతన రోడ్డు మంజూరు చేసి వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ పోస్టర్ల ఆవిష్కరణ



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 06, (మనం న్యూస్): ఈనెల 8న ముదిరాజ్‌ల ఆత్మగౌరవసభ హలో ముదిరాజ్ చలో హైదరాబాద్ పోస్టర్లను శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఎఫ్‌సీఎస్ ఛైర్మన్ మామిడి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభకు ముదిరాజ్‌లు అధిక సంఖ్యలో హాజరై కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు మామిడి నవీన్, మేడబోయిన పవన్, చింతల రాజు, పోతుల విక్రం, సంకటబోయిన నాగరాజు, కృష్ణ, రమేష్, గణేష్, బంగారి, రాంమ్మూర్తి, భద్రయ్య, నాగయ్య, యాగయ్య, సంతోష్, సోమయ్య, కిరణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించాలని ధర్నా



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 06, (మనం న్యూస్): పంచాయతీరాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో పదేళ్లుగా పని చేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లను జూనియర్ అసిస్టెంట్‌గా అవకాశం కల్పించి పేస్కేల్ అమలు చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్‌రేట్ ముందు 8వ రోజు శాంతియుత సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా వారికి ఆత్మకూర్(ఎస్) మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షులు పాల్గొని సంఘీభావాన్ని తెలిపారు. ఆనంతరం వారు మాట్లాడుతూ కంప్యూటర్ ఆపరేటర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే నేరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వై. రమణ, యన్. సుధాకర్, డి. విజయ్‌కుమార్, హరికృష్ణ, లింగయ్య, రవీందర్, షేక్ జరీనా, జె. మంజుల, అనిత, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



జాజిరెడ్డిగూడెం, అక్టోబర్ 06, (మనం న్యూస్): బతుకమ్మ చీరలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండలం సూర్యానాయక్‌తండా, నాణ్యతండా, లోయపల్లి, కోడూర్, కోమటిపల్లి, కాసర్లపహాడ్, వేల్పుచర్ల, పర్సాయపల్లి, బొల్లంపల్లి గ్రామాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మరామలింగయ్య, రాచకొండ గీతసురేష్, సర్పంచ్‌లు స్వాతిరవీందర్‌నాయక్, గుగులోతు మాణిక్యం, గాదరి శాంతమ్మ, భద్రయ్య, గుయ్యని బాబు, జాల నర్సయ్య, దబ్బేటి జ్యోతిరాణి, కమ్మంపాటి కర్ణాకర్, దానం సుజాత, యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ



పెన్‌పహాడ్ అక్టోబర్ 06, మనం న్యూస్: మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతిలు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం దసర పండుగ సందర్భంగా అందిస్తున్న చీరలను శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రతి సంవత్సరం సిఎం కేసిఆర్ రాష్ట్ర ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణి చేస్తు వస్తున్నారని, ప్రతి ఇంటిలో దసర కళను తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే ఈ చీరల పంపిణిని చేపడుతున్నారని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజేష్, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, వార్డు సభ్యులు నాగార్జున, ఉపేందర్‌రెడ్డి, చెన్నరెడ్డి హనుమంతరెడ్డి, వంశీ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం



హుజూర్‌నగర్, అక్టోబర్ 6, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వం పాఠశాలలో 1-10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించే సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు పాఠశాలలో మౌలిక వసతులతో పాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం అందించడమే కాకుండా ఉదయం పూట అల్పాహారం పథకాన్ని సీఎం కేసీఆర్ చేపట్టారని విద్యార్థులు ప్రతి పాఠశాలకు వచ్చి చక్కటి అల్పాహారం తీసుకుని ఆరోగ్యం ఉండి మంచి లక్ష్యాలతో చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్‌ఎం. మల్లెల ఉదయశ్రీ, కౌన్సిలర్లు దొంగరి మంగమ్మ, గుండా ఫణికుమారి, అట్లూరి మంజుల, కుంట ఉపేంద్ర, యరగాని గుర్వయ్య, ఒరుగంటి నాగేశ్వర్‌రావు, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి

తిరుమలగిరి, అక్టోబర్ 06, (మనం న్యూస్): రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల సామేలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుంగతుర్తి ప్రాంతంలో 20 సంవత్సరాలుగా ఉద్యమంలో ఉండి కొట్లాడానని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులకు ద్రోహం చేసిందని తెలిపారు. రాష్ట్ర క్యాబినేట్‌లో మాదిగలకు స్థానం లేదని, కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయాల అవినీతి జరిగిందని చెప్పారు. దళిత బంధు, బీసీ బందు పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టారని చెప్పారు. అన్ని కులాలకు లక్ష రూపాయాల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికల ముందు రాష్ట్ర మంత్రి హరీష్‌రావు రుద్రమ్మదేవి, వెంపటి చెరువులను రిజార్వాయర్ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అతిగతి లేదని చెప్పారు. తెలంగాణ వస్తే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశ పడిన నిరుద్యోగులకు నిరాశ మిగిలిందని, పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల భవిష్యత్తు అందకారంగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పి మాట మర్చిపోయి ఎన్నికల ముందు



ఓట్ల కోసం కొత్త పథకాలతో ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందుకు వస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్తున్నా మాయమాటలు నమ్మవద్దని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి రాజయ్య, అమరేందర్‌రెడ్డి, అంబేద్కర్, జుమ్మిలాల్, బందెల రవి, హఫీజ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయ నిర్మాణం



సూర్యాపేట, అక్టోబర్ 06, మనం ప్రతినిధి: పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతి యువకులకు ఉపయోగ పడే విధంగా అన్ని వసతులతో ఆత్యాధునిక సదుపాయాలతో జిల్లా కేంద్రంలో గ్రంథాలయ నిర్మించనున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులలో పఠనశక్తిని పెంపొందించేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని శిధిలావస్థకు చేరుకున్న గ్రంథాలయానికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో చదువుకున్న అభ్యర్థులు పోటీ పరీక్షలు రాసిన 23 మంది కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆత్యాధునిక సదుపాయాలతో గ్రంథాలయంలో సెంట్రల్ ఏసి, డిజిటల్ లైబ్రరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ప్రియాంకా, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నిమ్మలశ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, 26వ వార్డు కౌన్సిలర్ నిమ్మల స్రవంతి, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో మాదిగలకే టికెట్ ఇవ్వాలి

తిరుమలగిరి, అక్టోబర్ 06, మనం న్యూస్: తుంగతుర్తి నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వ్‌డ్ వల్ల మాదిగలకే ప్రధాన పార్టీలు ఎమ్మెల్యే టికెట్‌ను ఇవ్వాలని ఎమ్మార్‌పిఎస్, ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరు సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నియోజకవర్గంలో 50 నుండి 60 వేల ఓట్లు ఉంటాయని, మాలల ఓట్లు 16 నుండి 17వేలు మాత్రమే ఉంటాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రధాన పార్టీ జనబా దమాషా ప్రకారమే టికెట్ ను ఇవ్వాలని తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజలందరు మాదిగలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అభిప్రాయ పడుతున్నట్లు పేర్కొన్నారు. మాదిగలను కాదని ఇతరులకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే సరైన గుణపాఠం చెబుతామన్నారు. ఈ సమావేశంలో నాయకులు కందుకూరి శ్రీను, పాల్వాయి బాలయ్య, బొజ్జ సైదులు, సునీల్, ప్రశాంత్, అంజయ్య, గంగరాజు, చిరంజీవి, పాల్గోన్నారు.



## చల్లా వెంటే మేముంటాం.. పరకాల హమాలీ సంఘం



వరంగల్, అక్టోబర్ 6, మనం ప్రతినిధి : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటే మేముంటామని, వచ్చే ఎన్నికల్లో వారి గెలుపులో భాగస్వాములవుతామని పరకాల హమాలీ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో వారి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. 60 ఎండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివద్ధిని తొమ్మిదేండ్ల కాలంలోనే కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. బిజెపి మాటలన్నీ బోగస్ మాటలే తప్ప తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. పార్టీలో చేరిన వారిలో హమాలీ సంఘం అధ్యక్షులు బొచ్చు అధాం, కార్యదర్శి ఒంటేరు రాజమొగిలి, ఉపాధ్యక్షులు ఒంటేరు అశోక్, పెండేల రఘుపతి, బొచ్చు సామ్యేల్, కోయెడ మొగిలి, మేకల రాజు, డేగల ఉపేందర్, నల్లెల సుదాకర్, ఒంటెరు మహేందర్, బొచ్చు చరన్, తిక్క భద్రయ్య లతోపాటు 50 మందికి పైగా చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకష్ణ, వైస్ చైర్మన్ రేవూరి విజయ్ పాల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు గుండోబోయిన నాగయ్య, నల్లేల లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది డబుల్ ఇంజన్ సర్కార్

నర్మెట్ట, అక్టోబర్ 6, మనం న్యూస్ : కేంద్ర, రాష్ట్రాలలో రానున్నది డబలు ఇంజన్ బిజెపి సర్కారని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల ఊబిలో ముంచిందని దోచుకు తినడంలో కాంగ్రెస్ ముందు నిలిచి అభివద్ధిని మరిచిందని రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క పౌరుడు బిజెపికి ఓటేసి మోడీ అభివద్ధిని సాటాలని అన్నారు. ఉపాధ్యక్షులుగా కొన్నే రాజు, ధరావత్ వినోద్ కుమార్, రాజబోయిన జహంగీర్, చెవుల రాజు, మండల కార్యదర్శిగా కొర్ర నరేష్, కాసర్ల సంతోష్, మెడబోయిన మధు, మెతుకు సిద్ధులు, రామగుండం యాదగిరి, బానోతు నరసింహ, కోశాధికారిగా గడ్డం రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ గా



కళ్యాణం మోహన్, భాష, దళిత మోర్చా మండల అధ్యక్షులుగా బిచ్చల కొమురెల్లి, బూత్ అధ్యక్షులుగా భూక్య శ్రీనివాస నాయక్, భావనల సుధాకర్, మేడబోయిన ఆంజనేయులు ఎన్నికైనారు.

# ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభించిన జడ్పీ చైర్ పర్సన్ అరుణ



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 6, (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ ఆయాజ్, జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం, స్థానిక కౌన్సిలర్ రెడ్యా నాయక్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో ప్రభుత్వ బడులు అరకొర వసతులతో ఉండేవని, కనీస మౌలిక సదుపాయాలు ఉండేవికావన్నారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ బడుల దశ, దిశ మారిందన్నారు. సిఎం కేసిఆర్ ప్రత్యేక చొరవతో తెలంగాణలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన బోధన, మౌలిక వసతులపరంగా బలోపేతం అయ్యాయని తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధనతో అనేక మంది తిరిగి ప్రభుత్వ బడి బాట పట్టారన్నారు. విద్యార్థులందరూ ప్ర భుత్వ పాఠశాలలో చేరాలన్నారు. తెలంగాణలో సిఎం కేసిఆర్ నాయక త్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ. రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నారని తెలిపారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గంలోని ఒక్కో ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం వల్ల విద్యార్థుల్లో పోషకాహార లోపం లేకుండా చూడడం, హాజరు పెంపు, సంతులిత పోషకాహారం విద్యార్థులకు అందుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యంలో నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంతో పాఠశాలల్లో మౌలిక వసతులు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనేక పాఠశాలలో డైనింగ్ హాల్ ల నిర్మాణం కూడా చేసుకున్నామని తెలిపారు. త్వరలోనే ఈ పథకం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం వర్తింపజేయనుందని తెలిపారు. రాష్ట్ర పవర్ లూమ్, టెక్స్ టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పాటైన నాటి నుంచి సిఎం కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీపడేలా ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల బోధనను అందజేస్తుందన్నారు. అలాగే పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు సీఎం అల్పాహార పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ తెలంగాణ కీర్తి పతాకను విద్యార్థులు ప్రపంచ వ్యాప్తం చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ కెసిఆర్ మంచి ఆలోచనతో చేపట్టిన కార్యక్రమం ముఖ్యమంత్రి అల్పాహార పథకం అన్నారు. తాము చిన్నగా ఉన్నప్పుడు ప్రతిరోజు మధ్యాహ్నం పాఠశాలలో దొడ్డు రవ్వ పెట్టేవారని, ఇప్పుడు సిఎం కేసిఆర్ విద్యార్థులకు రుచికరమైన అల్పాహారం అందిస్తున్నారని తెలిపారు. ఖాళీ కడుపుతో పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులకు ఇది ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్వరాష్ట్రం తెలంగాణలో విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.



## గడప గడపకు కాంగ్రెస్ పథకాలు



రామకృష్ణాపూర్, అక్టోబర్ 6, (మనం న్యూస్): చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి, పిసిసి సభ్యులు నూకల రమేష్, పిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 108వ రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు అధ్యక్షతన శేషిపెల్లి గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డుల ప్రచారాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే 6 గ్యారెంటీ కార్డుల వల్ల ప్రతి మహిళకి 2500 రూపాయలు, 500రూపాయలకు వంట గ్యాస్, రైతులకు, ప్రజలకు ఉపయోగపడే ఎన్నో పథకాలు ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గందె రాంచందర్, జిల్లా నాయకులు సిద్ధం జనార్దన్,మంతు రవి,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొకనపెల్లి రామకృష్ణ,నయీమ్,మైనారిటీ అధ్యక్షుడు లాడెన్, కాంగ్రెస్ నాయకులు నవీన్, మేడి భూమేష్, రాజేష్, రామ్ సాయి, అనిరుద్, అనిల్, సంపత్, లక్ష్మి, సరళ, సోనా, ప్రమీల, రాజమ్మ, చింతం లక్ష్మి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ రెవెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ



రామకృష్ణాపూర్, అక్టోబర్ 6, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా కానుకగా అందిస్తున్న బతుకమ్మ చీరలను, యువకులకు అందిస్తున్న కేసిఆర్ క్రీడ సామగ్రిని శుక్రవారం ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ సభ్యులు బాల్క సుమన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జంగంకళ, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పట్టణ ఇంఛార్జి గాండ్ల సమ్మయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సుడా చైర్మన్



మానకొండూరు, అక్టోబర్ 6, (మనం న్యూస్): ఇటీవల మృతి చెందిన మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామానికి చెందిన కొండపల్కల లింగయ్య కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యులు జనగాం శంకర్, బీఆర్ఎస్ నాయకులు బొల్లం శ్రీనివాస్, సాధినేని సుధాకర్, నల్లగొండ తిరుపతిగౌడ్, దాసరి రాజు, శ్రీనివాస్, బండి సంపత్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి డాడ్జ్ పోటీలలో గాయత్రి విద్యార్థులు

- విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి, అక్టోబర్ 06 (మనం ప్రతినిధి): ఇటీవల పెద్దపల్లి పటణంలో తెలంగాణ డాడ్జ్ బాల్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీలలో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాలకు చెందిన 6గురు విద్యార్థులు ఎంపికైనట్లు గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థీనీలు మంజుల, విద్య, త్రిష, కళ్యాణి, కార్తికప్రియ, ప్రసన్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ విద్యార్థీనీలను అభినందించి వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 27 నుండి 29వరకు మహారాష్ట్రలోని ఎల్లోరాలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో విజయం సాధించాలని పెద్దపల్లి జిల్లా మరియు గాయత్రి కళాశాల పేరు జాతీయ స్థాయిలో వినిపించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి సురేష్, భానుప్రకాష్, విద్యార్థీనీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ



తాండూర్, అక్టోబర్ 6, (మనం న్యూస్): తాండూరు మండలం కిష్టంపేట గ్రామ యువకులకు గ్రామ సర్పంచ్ పద్మ రమేష్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రీడా సామాగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి మండలానికి, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం కలిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాబురావు, సిబ్బంది, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

## యశోదా ఆసుపత్రిలో అరుదైన చికిత్స

- ఎన్యూరిజం క్లిప్పింగ్ ద్వారా దెబ్బతిన్న మెదడు రక్త నాళాల పునరుద్ధరణ



కరీంనగర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): మెదడులో రక్త నాళములు దెబ్బతిని దాదాపుగా స్పృహలేని స్థితిలో ఉన్న మహిళకు సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో అరుదైన చికిత్స అందించారు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ కు చెందిన విజయ (55)కు అత్యాధునిక టెక్నాలజి ద్వారా శస్త్ర చికిత్స నిర్వహించి పునర్జీవనం అందించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ సీనియర్ న్యూరోసర్జన్ల వైద్య బృందం కె.యస్. కిరణ్, బి.జె. రాజేష్, విశ్వనాథ్‌లు మీడియా సమావేశంలో శస్త్రచికిత్స వివరాలు వెల్లడించారు. మెదడులో రక్త నాళాలు దెబ్బతినడంతో విజయ స్పృహ లేకుండా ఉన్న పరిస్థితి లో సికింద్రాబాద్ లోని యశోదా ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆ సమయంలో వైద్యుల సూచన మేరకు సిటి యాంజియె స్కాన్ నిర్వహించగా ఆమె మెదడులో యంసిఏ అన్యూరిజం(రక్తనాళ సమస్య)తో బాధపడుతున్నట్లు తేలింది. ఆమెకు అత్యాధునిక ఇంట్రా ఆపరేటివ్ నెర్వ్ మానిటరింగ్ అనే టెక్నాలజి సహాయంతో మెదడు లోపలికి చొచ్చుకుపోయి శస్త్ర చికిత్స నిర్వహించినట్లు వారు వివరించారు. ఆపరేషన్ తర్వాత టిసిడి చేసి ఆమె రక్తనాళం మూసుకు పోయే స్థితిలో ఉందని గుర్తించి ఇంట్రా ఆర్టిరియల్ మిలినోన్ ఇచ్చి ఖచ్చితమైన ఫలితం రాబట్టినట్లు వైద్యులు తెలిపారు. దీంతో రక్త సరఫరా దాదాపుగా పూర్వస్థితికి వచ్చి ఆమె కోలుకున్నారని పేర్కొన్నారు. తమ ఆస్పత్రిలో మెదడుకు సంబంధించిన అన్ని రకాల శస్త్ర చికిత్సలు తక్కువ ఖర్చుకే అందిస్తున్నామని ఇంకా వైద్య శాస్త్రంలో ఆరోగ్య సంరక్షణ శ్రేష్టతకు, రోగుల సంక్షేమానికి తిరుగులేని నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తున్నామని తెలిపారు. అరుదైన వైద్యం అందించి కాపాడిన యశోద ఆసుపత్రి వైద్యులకు విజయ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాబోధనలో మేటి కస్తూర్బా బాలికా విద్యాలయం



వీణవంక, అక్టోబర్ 06, (మనం న్యూస్): మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం 51మంది విద్యార్థినీలతో 2005 సంవత్సరంలో స్థాపించబడి నేడు 218 మంది విద్యార్థినీలతో 6-10వ తరగతుల వరకు విద్యార్థినీలకు ఆంగ్లమాధ్యమంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యను బోధిస్తూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి విద్యార్థినీల ప్రతిభను వెలికితీస్తూ మండలంలోని పాఠశాలలన్నింటికన్నాముందజంలో కేజీబీవి పాఠశాల ఉందనడంలో అతిశయోక్తిలేదు. విద్యతో పాటు ,యోగా ,కరాటే,జీవన నైపుణ్యాలు, కంప్యూటర్ బోధన, కుట్లు-అల్లికలు శిక్షణ వంటి కార్యక్రమాలతో విద్యార్థినీల యొక్క సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుంది.ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్,కార్పెట్స్, బ్లాకెంట్స్, ట్రంకుపెట్టలు, వేడినీటి సౌకర్యం, శుద్ధమైనజలం, రుచికరమైన పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షల కొరకు వైద్యశిభిరాలు, ఆయూష్‌క్యాంపులు వంటి సౌకర్యాలను కల్పిస్తుంది. సీసీ కెమెరాల పర్యవేక్షణతో విద్యార్థినీలకు పూర్తి భద్రతనిస్తుంది.గత 14 సంవత్సరాల నుండి వందశాతం ఉత్తీర్ణతతో ఎస్ఎస్‌సి ఫలితాల్లో రికార్డు నెలకొల్పుతుంది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థినీలు ఇంజనీర్లుగా, ఫార్మసీ, ఏఎన్ఎం, ఉపాధ్యాయులుగా వంటి ఉన్నతమైన వృత్తులలో రాణిస్తున్నారు. ఇక్కడి పూర్వవిద్యార్థినీలు జీసిఇసీక్లబ్ ,సైబర్ ఎంబాస్డిడర్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**పాఠశాల ప్రత్యేక అధికారిణి ఎలిగేటి లావణ్య:**

విద్యార్థినీలకు విద్యతో పాటు అన్నీ రంగాలపై అవగాహన కల్పిస్తున్నాం. విద్యార్థుల ప్రతిభాపాటవాలను వారి తల్లిదండ్రులకు సమావేశాలు నిర్వహించి తెలియజేస్తున్నాము. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీలకు కంప్యూటర్ శిక్షణను అందిస్తున్నాం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారంతో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధిస్తాం.

## పశు సంవర్ధకశాఖ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయండి



వీణవంక, అక్టోబర్ 06, (మనం న్యూస్): గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 9వ తేదిన చేపట్టిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక డైరెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పిల్లి రవియాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చల్లూరు గ్రామంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 75శాతం మేరకు సబ్సీడి గొర్రెల పంపిణీలో అలసత్వంపై నిరసనగా ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు పదివేల యూనిట్లు గొర్రెల పంపిణీ చేయాల్సివుండగా 3800మంది యాదవకురుమలైన లబ్ధిదారులు డిడిల రూపంలో డబ్బులు చెల్లించి ఉన్నారని, నేటికి 600మంది లబ్ధిదారులకు మాత్రమే గొర్రెల పంపిణీ చేశారనిఅన్నారు. ఐదు నెలలుగా డిడిలు చెల్లించిన వారికి పూర్తిగా గొర్రెల పంపిణీ చేయలేదని, ఇప్పుడు డిడిలు కడితే ఎప్పుడు గొర్రెల పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. పంపిణీ జరిగిన చోట నాసిరకం ఈతకు పనికిరాని గొర్రెలను అంటగట్టి మోసం చేశారని అన్నారు. గతంలో గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం చేసిన ఆందోళనకు మునుగోడులో ప్రకటించిన విదంగా రాష్ట్ర వ్యాప్తంగా నగదుబదిలీపథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుంపుల సంపత్, శ్రీనివాస్, రాజేందర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం

పెద్దపల్లి, అక్టోబర్ 06, (మనం ప్రతినిధి): జిల్లాలో 549 ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ప్రారంభించారు. అప్పర్ ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వయంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు టిఫిన్ వడ్డించి వారితో కలిసి టిఫిన్ చేశారు. టిఫిన్ నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నచ్చిన టిఫిన్ పెటాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు పిల్లలు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతులు శుభ్రం చేసుకొని అల్పాహారం స్వీకరించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పిల్లలకు నచ్చిన టిఫిన్లను నాణ్యతతో అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం వలన వారి ఎదుగుదలకు దోహదపడడంతో పాటు తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత మెరుగువుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, అకడమిక్ కో ఆర్డినేటర్ పి.ఎం.షేక్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో మేము పోటీ చేయం

- మంచి సంఘాన్ని గుర్తించి ఓటు వేయండి
- సింగరేణి ఓపెన్ కాస్ట్ ఆల్ ఇపి ఆపరేటర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి వెంకటేశ్వర్లు

మంచిర్యాల, అక్టోబర్ 6, (మనం న్యూస్): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని, ఆపరేటర్ సోదరులు మంచి సంఘాన్ని గుర్తించి ఓటువేయాలని సింగరేణి ఓపెన్ కాస్ట్ ఆల్ ఇపి ఆపరేటర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొందరు స్వార్థ బుద్ధితో ఓట్లను చీల్చే ఏర్పాట్లు చేస్తున్నారని, ఆపరేటర్లలో అనైక్యతను సృష్టిస్తూ వారి స్వలాభాలు, స్వప్రయోజనాల కోసం ఎత్తుగడలు వేస్తున్నారని చెప్పారు. ఆపరేటర్ల పేరు చెప్పుకొని సింగరేణి ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసి వారి ఉనికిని కాపాడుకోవడం కోసం ఇది ఆపరేటర్ల మనోభావాలను, ఐక్యతను దెబ్బతీస్తోందన్నారు. ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని సంఘాలు ఏకమై పోరాడితే తప్ప, సమస్యలు పరిష్కరించలేని స్థితిలో విధానాలున్నాయన్నారు. ఆపరేటర్ల సమస్యలన్నీ కూడా కోల్ ఇండియాతో ముడిపడి ఉన్నాయని అన్నారు. కొందరు అవకాశవాదులు ఆపరేటర్స్ ఐక్యతను వాడుకొని ఇతర జాతీయ సంఘాలలో అభాసుపాలు చేస్తున్నారని ఆరోపించారు.

## పని చేయని స్థానిక ఎమ్మెల్యేను ఇంటికి పంపాలి

- రూ.500లకే వంట గ్యాస్ ఇచ్చే కాంగ్రెస్‌ను గెలిపించండి
- పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరిన టీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు



పెద్దపల్లి, అక్టోబర్ 06, (మనం ప్రతినిధి): తొమ్మిదేళ్లుగా పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని పట్టించుకోకుండా తన స్వార్థం కొసమే పదవిని అడ్డం పెట్టుకొని అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఇం టికే పరిమితం చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఓదెల మండలంలోని జిలకుంట గ్రామంలోని టీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, ఉద్యమకారులు మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమ క్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండు వాతో సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా విజయరమ ణారావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చే కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీరావడం ఖాయ మని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత సోని యాగాంధీ, రాహు ల్‌గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో అనేకమంది బీఆ ర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చే రుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి గురించి తొమ్మిదేళ్లుగా పట్టించుకోని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డిని ఇంటికే పరిమితం చే యాలని ప్రజలు డిసైడ్ చే సుకున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల ఐలయ్య, జున్నుతుల రవీందర్ రెడ్డి, వంగల రాజిరెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

కేసముద్రం, అక్టోబర్ 06, (మనం న్యూస్): కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలోని శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని మహబూబాబాద్ శాసన సభ్యులుబానోత్ శంకర్ నాయక్, మహబూబాబాద్ ఎంపీ జిల్లా భారాస పార్టీ అధ్యక్షులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, ప్రారంభించారు. పేద ప్రజల ఆకలి మంట తెలిసిన గొప్ప సీఎం కెసిఆర్ అని, విద్యార్థులకు కడుపునిండా తిండి ఉన్నప్పుడే వారు నాణ్యమైన విద్యను అభ్యసించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సీఎం కెసిఆర్ విద్యా విధానంలో సములా మార్పులు తెచ్చారని అన్నారు. సీఎం కెసిఆర్ ప్రభుత్వము చేస్తున్న ప్రతి పని అందరికీ ఉపయోగపడేలా ఉంటుందని ప్రతి విద్యార్థి మంచిగా చదివి భవిష్యత్‌లో గొప్ప స్థానానికి చేరుకోవాలని అన్నారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రావుల రవిచందర్ రెడ్డి, జడ్పీ టిసి రావుల



శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ క మిటీ చైర్మన్ నీలం సువాసిని దుర్గేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌండ్ల యాదగిరి, మండల గ్రామ భారాస నాయకులు, అధికారులు, పాఠ శాల చైర్మన్ దుస్స సుధాకర్, గ్రామ ప్రజలు మరియు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తప్పిన సర్ప ప్రమాదం



గార్ల, అక్టోబర్ 06, (మనం న్యూస్): గార్ల మండల పరిధిలోని మర్రిగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల పాఠశాలావరణలో విరామ సమయంలో అకస్మాత్తుగా విద్యార్థుల వైపు దూసుకొస్తున్న నాగుపామును గ్రహించిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వెంటనే స్పందించి బండరాయితో చంపి వేయడంతో విద్యార్థులకు పెను సర్ప ప్రమాదం తప్పింది. శుక్రవారం పాఠశాల విరామ సమయంలో ఈ సంఘటన చోటు చేసుకుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో ప్రహరీ గోడ లేకపోవడం చుట్టుపక్కల పిచ్చి మొక్కలు చెత్త చెదారం ఉండటంతో విష సర్పాలు సంచరిస్తున్నాయన అన్నారు.విద్యార్థులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు నిత్యం కంగారు పడుతున్నారని హెచ్ఎం అన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో పాటుగా పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్రంగా వాతావరణం ఉండటం వలన పాఠశాల చుట్టూ ఉన్న 7 తండాల విద్యార్థులు తమ పాఠశాలలో చేరకుండా గార్ల మండల కేంద్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలకు వెళ్లి చదువును కొంటున్నారని మర్రిగూడెం పాఠశాలను అభివృద్ధి చేస్తే ప్రైవేటు పాఠశాలకు వెళ్లే విద్యార్థులను తిరిగి పాఠశాలలో చేర్పిస్తామని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న భవనం ను కూల్చివేత చేసి, చుట్టూ ప్రహరీ గోడను నిర్మించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆడబిడ్డలకు కానుక బతుకమ్మ చీరలు



తొర్రూరు, అక్టోబర్ 06, ( మనం న్యూస్): బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు కానుకగా సారెలు అందిస్తున్నారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు తెలిపారు.శుక్రవారం మండలంలోని మాటేడు,వెలికట్ట,బోజ్య తండా తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణలో గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని,పేద, మధ్య తరగతి అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ సారెలను పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. పండుగకు కొత్త చీరలు అందడంతో మహిళలు మురిసిపోతున్నారని తెలిపారు.బతుకమ్మ పండుగను వైభవంగా జరుపుకొనేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా కానుకగా తెలంగాణ ఆడపడుచులకు రాష్ట్రంలో 1.5కోట్ల చీరలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి,సర్పంచ్‌లు వల్లపు శోభ యాకయ్య,పోసాని పుష్పలీల,మాలోత్ కాలు నాయక్,వెలికట్ట ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ,పిఏసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, ఉపసర్పంచ్ లు దీకొండ యాకన్న, పినాకపాణి,గ్రామ కార్యదర్శులు నాగేష్, ప్రభు, వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య, మాలోత్ యాకన్న, స్థానికులు పోసాని రాములు, బత్తుల యాకయ్య, కొమ్ము రాములు, కొమురయ్య, బందు శీను, వెంకట్ రెడ్డి, మాలోత్ కోటి రామ్, యాకయ్య, వినయ్, శేఖర్, రాజు, పద్మ, రజిత, మంగ్లీ, రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యాలు దరి చేరవు

- ఎంపిఓ శ్రీనివాసరావు



ఆళ్లపల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్): మండల పంచాయతీ అధికారి బతేన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని నడిమిగూడెం, బోడాయికుంట, గ్రామాలలో పరిసరాల శుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులలో మార్పుల వలన విషజ్వరాలు ప్రబలుతున్నాయని ప్రతి ఒక్కరూ వారి వారి ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువ లేకుండా మురికి గుంట్టలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దానివల్ల అంటు వ్యాధులు, విష జ్వరాల బారిన పడకుండా బయటపడవచ్చు అని తెలిపారు. గ్రామాలను పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పరిశుభ్రత పనులను పర్యవేక్షించే సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామారావు, మర్కోడు సర్పంచ్ కొమరం శంకర్ బాబు, కార్యదర్శిలు తాటి నాగరాజు, వెంకటేశ్వర్లు, జీవన్, ప్రవీణ్, విజయ కుమారి, రమేష్, రాజా, గ్రామ పంచాయతీ సిబ్బంది తదారులు పాల్గొన్నారు.

## సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



తొర్రూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మండలంలోని సోమారపు కుంట తండా కాంగ్రెస్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బానోతు సాగర్, ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు వెంకన్న, ఉపాధ్యక్షులుగా బానోతు అనిల్, బానోతు దేవేందర్, కోశాధికారిగా ధరావత్ గణేష్‌లు ఎన్నికయ్యారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా బానోతు అనిల్,ప్రధాన కార్యదర్శిగా బానోతు కృష్ణ, కార్యదర్శిగా బానోతు తిరుపతి, ఉపాధ్యక్షులుగా బానోతు సునీల్, కోశాధికారిగా ధరావత్ యాకూబ్‌లు ఎన్నికయ్యారు. మహిళా విభాగం అధ్యక్షురాలిగా బానోతు శారద, ప్రధాన కార్యదర్శిగా బానోతు కాంతమ్మ, కార్యదర్శిగా బానోత్ కోమాలి, ఉపాధ్యక్షురాలుగా బానోతు కాంతమ్మ, కోశాధికారిగా బానోతు దసిలిలు ఎన్నికయ్యారు.కిసాన్ సెల్ అధ్యక్షునిగా జాటోత్ రమేష్, ఉపాధ్యక్షులుగా భానోతు వీరన్నలు ఎంపికయ్యారు.ఈ ఎన్నిక కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవి నాయక్ ఆధ్వర్యంలో చేపట్టారు.రవి మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంత పాలన సాగిస్తు మాయ మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని తెలిపారు. దళితులకు మూడెకరాల భూమి,దళితబంధు, రుణమాఫీ,ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయకుం డా మాటలకే పరిమితమైందని ఎద్దేవా చే శారు. రేవంత్రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ రాజ్యం తెచ్చేం దుకు పాదయాత్ర చేపట్టారు.రాష్ట్ర ప్రజలు పెద్ద ఎత్తున ఆహ్వానిస్తున్నారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు.అదేవిధంగా మక్తల్ నియోజకవర్గం లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమీలేదని గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధిని సాకుగా చెప్పుకుంటూ ఓట్లు దండుకోవ డం తప్పా చేసిందేమి లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కొండం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మంగ్య నాయక్, ధరావత్ చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో సిఎం అల్పాహార పథకం ప్రారంభం

- ఆకలి నివారించడం పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకే పథకం
- ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 06, (మనంప్రతినిధి): తరగతి గదిలో ఆకలి నివారించడం, పౌష్టికాహార లోపాన్ని తగ్గించేందుకు విద్యార్థులకు సియం అల్పాహార పథకం ఎంతో ఉపయోగ పడుతుందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని లక్ష్మిదేవిపల్లి మండలం, ఇందిరానగర్ లోని మండల ప్రాథమిక పాఠశాలలో సియం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యాలయం, దేవాలయం, వైద్యాలయం ఎంతో ప్రసిద్ధమైనవని చెప్పారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించేది విద్యాలయమని, పేద కుటుంబాల విద్యార్థులకు ఈ పథకం వరమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ పథకం ద్వారా అల్పాహారం అందించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఉదయం రాగిజావ, అల్పాహారం, మధ్యాహ్నం పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నామని, దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని ఈ పథకాలు మన రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఐఏఎస్, ఐపిఎస్, ఇంజనీర్లు, డాక్టర్లు, సైంటిస్టులు వంటి ఉద్యోగాలు సాధించి మన ప్రజలకు సేవలందించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు రావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు ఉదయం పోషకాలతో కూడిన అల్పాహారం అందించేందు సియం ఈ పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో నేడు నాణ్యమైన విద్యాభోదన జరుగుతున్నదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగానే పాఠశాలలు, కళాశాలలు, యూనివర్శిటీలు, వైద్య కళాశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు గొప్ప పథకానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావుకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. విద్యార్థులకు పోషక విలువలున్న ఆహారాన్ని అందించేందుకు సియం అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం లక్ష్మిదేవిపల్లి మండలం, ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో సియం అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో సియం అల్పాహార కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అశ్వారావుపేటలో బిసి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 55 మంది విద్యార్థులకు, భద్రా



చలం తాతగుడి సెంటర్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 159 మంది విద్యార్థులు, కొత్తగూడెం నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 115 మంది విద్యార్థులు, పినపాక నియోజకవర్గంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 124 మంది విద్యార్థులు, ఇల్లందులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్టేషన్ బస్తీ నందు 45 మంది విద్యార్థులకు మొత్తం 498 మంది విద్యార్థులకు అల్పాహార పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. దసరా సెలవులు అనంతరం జిల్లాలోని 1387 పాఠశాలల్లో ఈ పథకాన్ని వర్తింప చేస్తామని, ఈ పథకం ద్వారా 96,897 మంది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు చెప్పారు. సోమవారం నుండి శనివారం వరకు ప్రతి రోజు విద్యార్థులకు అందించే అల్పాహారం యొక్క మెనూను అన్ని పాఠశాలలకు పంపినట్లు చెప్పారు. విద్యార్థులు ఉదయం పాఠశాలలకు రాగానే అల్పాహారం అందిస్తామని చెప్పారు. విద్యార్థులకు చిన్నతనం నుండే పోషక విలువలున్న ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులు పరగడుపున ఉంటే సక్రమంగా చదవలేరని గ్రహించిన ప్రభుత్వం ఈ పథకం ద్వారా అల్పాహారం అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు ఇష్టమైన ఆహారాన్ని అందిస్తున్నామని, తదుపరి ఇష్టంగా చదవాలని చెప్పారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన శాసనసభ్యులు, కలెక్టర్ చాలా బాగా చేశారని హెచ్ఎంను, ఉపాధ్యాయులను, వంటవారిని అభినందించారు. ఇదే నాణ్యత పాటించి ప్రతి రోజు విద్యార్థులకు అల్పాహారం అందించాలని పేర్కొన్నారు. మండలస్థాయిలో అన్ని పాఠశాలల్లో మండల నోడల్ అధికారులు పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. పథకం నిర్వహణ పర్యవేక్షణకు నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. అనంతరం అల్పాహారం యొక్క మెనూ కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వెంకటాచారి, జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్రావు, ఎంపిపి భూక్యా సోనా, సర్పంచ్ పూనెం నాగేశ్వరావు, సంక్షేమ అధికారి విజేత, సియం అల్పాహార ప్రత్యేక అధికారి స్వర్ణలత లెనీనా, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, యంపిటిసి కొల్లు పద్మ, ఎస్ఎంసి చైర్మన్ చాంద్పాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ యువతకు క్రీడా సామాగ్రి అందజేత

- యువత ఆటల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి
- ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి

ఆళ్లపల్లి అక్టోబర్ 06, (మనం న్యూస్): ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వారిలోని నైపుణ్యతను వెలికి తీయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామాలలోని యువతకు ఆట సామాగ్రిని అందించడం జరుగుతుందని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామారావు అధ్యక్షతన నిర్వహించిన యువతకు క్రీడా సామాగ్రి అందించే కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని యువత చదువుకోవాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయ పనులకు అంకితం అవుతున్నారని, వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలి





కి తీయాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ ఆట వస్తువులను వారికి అందించడం జరుగుతుందని అన్నారు. ఈ ఆట సామాగ్రి ద్వారా యువతీ యువకులలో శరీరక దృఢత్వంతో పాటు వారి మధ్య స్నేహ భావాలు రేకెత్తుతయని ఆటలలో నైపుణ్యం కనపరిచి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉండడంతో ఈ ఆట వస్తువులని ప్రతి ఒక్క యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆమె అన్నారు. ఈ ఆట సమగ్రని పూర్తిగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉంచడం జరుగుతుందని యువత ఆట ఆడే సమయంలో వీటిని ఉపయోగించుకొని మరలా తిరిగి కార్యదర్శి కి అప్ప చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీనివాసరావు డిటి అనుష, సర్పంచులు వెంకటనారాయణ, గోగ్గేల ప్రేమగల, గలిగ సమ్మక్క, ఊరికె ఈశ్వరి, మార్కోడు ఉప సర్పంచ్ కుర్రకమల, కార్యదర్శులు నాగరాజు, ప్రవీణ్, రాజా, అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, అధికారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎంఎల్ఏ శంకుస్థాపన



గూడూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మండలంలోని మచ్చర్ల గ్రామంలో 20.00 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అంగన్ వాడి భవనం రిపేరు, ప్రహరీ గోడ, బందెల దొడ్డి నిర్మాణ పనులకు మహబూబాబాద్ ఎంఎల్ఏ ఎంఎల్ఏ శంకర్ నాయక్ శంకుస్థాపన చేశారు, 10.00 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవన మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. రెండు పడక గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్‌లను, గృహాలక్ష్మి పట్టాలను, దసరా పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల గ్రామ భారాస నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు వరం సీఎం అల్పాహారం

- ఎంపీపీ, జెడ్పీటీసీలు అంజయ్య, శ్రీనివాస్



తొర్రూరు, అక్టోబర్ 06, (మనం న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అల్పాహార పథకానికి శ్రీకారం చుట్టారని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని మాటేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని ఎంపీపీ, జెడ్పీటీసీలు ప్రారంభించారు.పాఠశాల హెచ్ఎం కొండేటి ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో చిన్నారుల ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.వారం రోజుల పాటు రోజుకోక అల్పాహారం విద్యార్థులకు అందుతుందని తెలిపారు. విద్యార్థులకు చక్కటి బోధనతో పాటు పోషకాహారం అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.తద్వారా నిరుపేద కుంటుంబాలకు చెందిన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచడంలో ఈ పథకం ఎంతగానో దోహదపడనుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టె శ్యామ్ సుందర్ రెడ్డి, సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య, సిడిపిఓ హైమావతి సూపర్వైజర్ జలగం సునీత, ఉప సర్పంచ్ పినాకపాణి, పిఎసిఎస్ డైరెక్టర్ జనార్ధన్ రాజు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు లేగల వెంకట్ రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేష్,వార్డు సభ్యులు మహంకాళి అశోక్, ఉప్పలయ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గంలో పల్లె పల్లెకు జనసేన

- పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెల్తూరి నగేష్



తొర్రూర్, అక్టోబర్ 06, (మనం న్యూస్): తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రములోని స్థానిక ప ట్టణ విశ్రాంతి భవనంలో నిర్వహించారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో ముప్పైరెండు నియోజక వర్గాలు జనసేన పోటీ చేస్తుందని, ఇందులో భాగంగా పాలకుర్తి నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. పాలకుర్తి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో ప్రచారకార్యక్రమాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొండ్లె ఉమేష్, ఉపాధ్యక్షులు పోరండ్ల సందీప్,డివిజన్ ఉపాధ్యక్షులు జలకం శివ కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చింతల మధు, పెద్దవంగర జనసేన పార్టీ మండల అధ్యక్షులు కసరబోయిన రాజశేఖర్, ఉపా.ధ్యక్షులు గద్దల అశోక్ తొర్రూర్ మండల యువ నాయకులు వాంకుడోత్ పవన్ కళ్యాణ్, గంధం మురళి, జాలిగామ. శోభన్, తదితరులు, పాల్గొన్నారు

## యువత ఓటు హక్కు పెరిగేందుకు దోహదపడిన స్వీప్ కార్యక్రమాలు

- కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, అక్టోబర్ 06, (మనం ప్రతినిధి): యువ ఓటరు నమోదుకు చేపట్టిన స్వీప్ కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయని, యువతలో చైతన్యం పెరిగి అత్యధికంగా ఓటు నమోదు చేయించుకున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల చైతన్యానికి చేపట్టిన స్వీప్ కార్యక్రమాలను డాక్యుమెంటరీగా రూపొందించిన వీడియోను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరంలు నిండిన యువతను లక్ష్యంగా చేసుకొని కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు వసతి గృహాలలో సమావేశాలు ఏర్పాటు చేయడమే గాక సమావేశాలు నిర్వహించి ఓటు హక్కు విశిష్టత తెలియజేయడంతో యువతి యువకులు ఓటు నమోదుకు ఆసక్తి చూపడంతో 4,889గా నమోదైన ఓటరు జాబితా నివేదికలో 15,803 కు పెరిగిందన్నారు. అదే విధంగా జెండర్ రేషియో కూడ 1000 పురుషులకు 500 మహిళలు ఉండగా 600 పైగా పెరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించేందుకు అల్పాహార పథకం

- కలెక్టర్ విపి గౌతమ్, ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి



ఖమ్మం రూరల్, అక్టోబర్ 06, (మనం న్యూస్): పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడం కోసం ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలం, జలగం నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్, పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు అల్పాహారం వడ్డించి వారితో కలిసి అల్పాహారం చేశారు. అల్పాహారం నాణ్యత, రుచిపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నచ్చిన టిఫిన్ పెట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు పిల్లలు ఉదయమే పాఠశాలకు వచ్చి చేతులు మంచిగా శుభ్రం చేసుకొని అల్పాహారం స్వీకరించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అల్పాహారాన్ని అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యతతో అందించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందించడం వల్ల వారి ఎదుగుదలకు దోహదపడడంతో పాటు తరగతి గదిలో విద్యార్థుల ఏకాగ్రత మెరుగవుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఏ. సోమశేఖరశర్మ, విద్యా శాఖ ఇ ఇ నాగ శేషు, ఖమ్మం రూరల్ మండల ఎంఇఓ శ్యాౌసన్, తహసీల్దార్ రామకృష్ణ, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.22 కోట్లతో నూతన మంచినీటి పైపులైనుకు శంకుస్థాపన

- కిన్నెరసాని జలాల పథకం నా కృషి
- కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 06, (మనంప్రతినిధి): కొత్తగూడెం మున్సిపాలిటీలో గత 1989లో మొట్ట మొదటిసారిగా తాను ఎంఎల్ఏ అయిన తరువాత, కొత్తగూడెం పట్టణానికి మంచినీరు అందించాలనే ఉద్దేశంతో, ఆనాడు 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న కిన్నెరసాని నుండి పైపులైను ద్వారా మంచినీటి పథకాని ప్రారంబించడం జరిగిందని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. ఆనాటి నుండి ఈనాటి వరకు అదే పైపులైను ద్వారా మంచినీటిని కొత్తగూడెం పట్టణానికి అందిస్తున్నామని, పైపులైను వేసి సుమారు 30 సంవత్సరాలు అయిన దృష్ట్యా, అక్కడక్కడ పైపులైన్లు లీక్ కావడం జరుగుతోందని, ఈ సమస్యను దృష్టిలో వుంచుకొని సిఎం కెసిఆర్‌తో మాట్లాడి, నూతన పైపులైనుకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎంఎల్ఎ తెలిపారు. అందులో భాగంగా 22 కోట్లతో నూతన పైపులైనుకు టెండర్లు కూడా పిలవడం జరిగిందని, ఈ సందర్భంగా ఎంఎల్ఏ వనమా శుక్రవారం రేగళ్ళ క్రాస్ దగ్గర పైపులైను నిర్మాణానికిశుక్రవారం శంకుస్థాపన చేసారు. తక్షణమే పనులు ప్రారంబించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖరరావు, మున్సిపల్ ఛైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, లక్ష్మిదేవిపల్లి ఎంపిపి భూక్యా సోనా, మున్సిపల్ కమీషనర్ రఘు, మున్సిపల్ డిఈ రవి, టిపిఒ ప్రభాకర్, పబ్లిక్ హెల్త్ డిఇ ఎఇలు, మరియు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజాలు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారగార శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 06, (మనంప్రతినిధి): గంజాయి అక్రమ రవాణా కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా, సెషన్స్ జడ్జ్ (స్పెషల్ జడ్జ్ ఎన్ డి పి ఎస్ యాక్ట్ ) శుక్రవారం ఎం. శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం భద్రాచలం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ బి.మహేష్ తమ సిబ్బందితో 2022 జూలై 26 న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, సిల్వర్ కలర్ ఇన్నోవా కారు నెంబర్ టి.ఎస్. 10-6667 కారులో హైదరబాద్ పాత హఫీజ్ పేటకు చెందిన బర్ల శ్రీకాంత్, ఈర్ల అనిరుద్, తవుట వినయ్‌లు, ఒరిస్సా రాష్ట్రం మల్కాజ్గిరి జిల్లాలో గుర్తు తెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకొని అధిక లాభాలు పంచుకుందామని10 ప్యాకెట్లలో 2 క్వింటాళ్ల 600 గ్రాముల (రెండు వందల కేజీల ఆరు వందల గ్రాములు) గంజాయి పట్టుబడిందని, నిందితులను విచారించగా వారు నేరం ఒప్పుకున్నారని, పంచనామా ద్వారా గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.వినోద్ కు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. స్వామి దర్యాప్తు అనంతరం కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు .కోర్టులో ఏడుగురి సాక్షులను విచారించారు. పై ముగ్గురికి. ఒక్కొక్కరికి 12 సంవత్సరాల కఠిన గారగార శిక్షతో పాటు ఒక లక్ష రూపాయలు జరిమానా ముగ్గురికి విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రావి విజయకుమార్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.లైజాన్ ఆఫీసర్ ఎం. హరి గోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఏఎస్ఐ గంజి శిధర్‌లు సహకరించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి అల్పాహారం పథకం అమలు

- విద్యావ్యవస్థ బలోపేతం దిశగా అడుగులు
- ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించిన మంత్రి పువ్వాడ





ఖమ్మం, అక్టోబర్ 06, (మనం బ్యూరో): రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నుండి మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని, ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలువనుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉదయంరాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న 'ముఖ్యమంత్రి అల్పాహారం' పథకాన్ని మంత్రి స్థానిక రోటరీ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభిలతో కలిసిఈ పథకాన్ని ప్రారంభించి చిన్నారులతో కలిసి అల్పాహారం తీసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఇప్పటికే ఉదయం వేళల్లో రాగిజావను అందిస్తుండగా, మధ్యాహ్న భోజనాన్ని గుడ్డుతో పాటు అందిస్తున్నామన్నారు. ఈ రెండింటికి మధ్యలో ఇకపై అల్పాహారంగా కిచిడీ, పొంగల్, ఉప్మా వంటి వాటిని విద్యార్థులకు అందించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించడం మంచి విషయం అన్నారు. అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని అన్ని స్థాయిల విద్యార్థులకు ఈ అల్పాహారాన్ని ఇక నుండి ప్రతి రోజూ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు వెనుకాడే పరిస్థితుల నుండి నేడు ఎమ్మెల్యే, స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలు ఇతర ప్రజాప్రతినిధుల దగ్గరికి సిఫారసు కోసం వెళ్తున్నారని అంటే ప్రభుత్వ విద్య ఏ స్థాయికి చేరిందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించిందని అందుకుగాను బడ్జెట్‌లో అధిక నిధులు విడుదల చేస్తూ విద్యా ప్రమాణాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్ళిందన్నారు. ఒకప్పుడు పాఠశాలలో రేకుల షెడ్ల కింద వంట, దొడ్డు బియ్యంతో భోజనం, సరైన వసతులు లేక, అరకొర నిధులు, నిర్వహణ లోపం ఇలా అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడిన ఘటనలు చూశామని, కానీ నేడు ఆ పరిస్థితులను అధిగమించి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కిచెన్ గదులు, నిధులు, సన్న బియ్యం అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్య యొక్క అవశ్యకతను గుర్తించి, మన ఊరు-మన బడి, మన బస్తీ-మన బడి పథకాన్ని రూపొందించి దశల వారీగా అన్ని ప్రభుత్వం పాఠశాలలో కార్పొరేట్‌కు ధీటుగా అన్ని వసతులు, సౌకర్యాలను కల్పించడం జరిగిందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నియోజకవర్గానికి ఒక పాఠశాల చొప్పున పైలట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభోత్సవం చేసుకున్నట్లు తెలిపారు. దసరా సెలవుల తర్వాత జిల్లాలోని అన్ని పాఠశాలలకు పథకాన్ని అందించనున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యతో, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండడానికి పౌష్టికాహారం ఇస్తున్నట్లు తెలిపారు. భావి తరాల పిల్లలు దేశానికి ఆస్తి అని, ఆరోగ్యవంతమైన మానవ వనరులకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అన్నారు. 1980లో మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టారని, తిరిగి 50 సంవత్సరాల తర్వాత ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రవేశపెట్టినట్లు, ఇది ఒక మైలురాయి అని ఆయన తెలిపారు. 1 నుండి 10వ తరగతి పిల్లలందరికీ ఈ పథకం వర్తింపజేస్తామని, ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో అల్పాహారం తీసుకొని, పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,స్థానిక కార్పొరేటర్ జాన్ బీ, డిఇఓ ఏ. సోమశేఖర శర్మ, డిడబ్ల్యుఓ సుమ, ఎంఇఓ శ్రీనివాస రావు, ప్రధానోపాధ్యాయులు మధు, ఉపాద్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దళితబంధు సర్వే ప్రక్రియ ప్రారంభం

- సత్తుపల్లి నియోజకవర్గంలో 25143 కుటుంబాలు
- బోనకల్ మండలంలో 4922 కుటుంబాలకు లబ్ధి
- మొత్తం రూ. 3006.50 కోట్ల రూపాయలు వెచ్చింపు



ఖమ్మం, అక్టోబర్ 06, (మనం బ్యూరో): జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం, మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాల దళిత కుటుంబాలకు ప్రభుత్వం దళితబంధు మంజూరుచేస్తూ జీవో 16ని సెప్టెంబర్ 30న విడుదల చేసిందని, ఇట్టి ఆదేశాల మేరకు శుక్రవారం నుండి సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాల్లో దళితబంధు సర్వే ప్రక్రియ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. వచ్చే రెండు రోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి, లబ్ధిదారులకు యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ చేపడతామన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 77455 మంది ఎస్సి జనాభా ఉండగా, 25143 కుటుంబాలు ఉన్నట్లు, బోనకల్ మండలంలో 14567 మంది ఎస్సి జనాభా ఉండగా 4922 ఎస్సి కుటుంబాలు ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా మొత్తం 30065 ఎస్సి కుటుంబాలకు కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున మొత్తం రూ. 3006.50 కోట్ల రూపాయలు అందనున్నాయి. సత్తుపల్లి నియోజకవర్గం, బోనకల్ మండలాలను 35 క్లస్టర్లుగా విభజించి, ఒక్కో క్లస్టర్‌కి ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా, మండల స్థాయిలో పర్యవేక్షణకు ఒక్కో మండలానికి ఒక ఉన్నతాధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు ఆయన తెలిపారు. సర్వే ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తిచేసి, ప్రతి దళిత కుటుంబానికి వారు కోరే యూనిట్ల గ్రౌండింగ్ కి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. లబ్ధిదారులు యూనిట్ల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, కుటుంబంలోని వారే యూనిట్లను పూర్తి స్థాయిలో నిర్వహించుకొనేలా ఉండాలని ఆయన తెలిపారు. అనుభవం, నైపుణ్యం గల యూనిట్లను ఎంచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆయన తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా చింతకాని మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని, మండలంలోని 3642 దళిత కుటుంబాలకు, నియోజకవర్గానికి 100 కుటుంబాల చొప్పున 483 కుటుంబాలకు, మొత్తంగా 4125 కుటుంబాలకు కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున రూ. 412.50 కోట్లు అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న దళితబంధు పథకాన్ని సద్వినియోగం చేసుకుని, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి దళితులు చేరుకోవాలని ఆయన అన్నారు. దళితులు సమాజంలో గౌరవంగా బతకాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి, అమలుచేస్తుందని అన్నారు. దళితులను ఆర్థిక, సామాజిక వివక్ష నుండి దూరంచేసి, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు.

## హింసకు గురవుతున్న మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు

- ఎంఎల్ఏ వనమా, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల
- 48.69 లక్షల వ్యయంతో నిర్మించిన సఖి ( వన్ స్టాప్ సెంటర్ ) ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 06, (మనం ప్రతినిధి): హింసకు గురవుతన్న మహిళలకు సఖి కేంద్రం ద్వారా సేవలు అందిస్తున్నట్లు కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. శుక్రవారం కొత్త గూడెం పట్టణంలోని 35 వ వార్డులో 48.69 లక్షల వ్యయంతో నిర్మించిన సఖి ( వన్ స్టాప్ సెంటర్ ) భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏదేని హింసకు గురవుతున్న మహిళలు సఖి కేంద్రాన్ని ఆశ్రయిస్తే తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ కేంద్రంలో కౌన్సిలింగ్ కూడా నిర్వహిస్తారని చెప్పారు. కుటుంబ సభ్యుల హింసకు గురవుతున్న మహిళలకు అండగా సిఖి కేంద్రం నిలబడుతోందని చెప్పారు. సమస్యలను సామరస్యపూర్వకంగాపరిష్కరించేందుకు సఖి కేంద్రం చొరవ చూపుతోందని చెప్పారు. అలాకాని పక్షంలో సదరు మహిళకు న్యాయ సహాయం అందించడం, సలహాలు ఇవ్వడంతోపాటు ఆశ్రయం కల్పిస్తున్నారని, స్వధార్ కేంద్రం సహ కారంతో తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు శిక్షణసైతం ఇస్తున్నారని చెప్పారు. అభాగ్య మహిళల పాలిట కల్పవృక్షంగా సఖి కేంద్రం సేవలందిస్తున్నట్లు చెప్పారు 24 గంటలు కేంద్రం పనిచేస్తుందని, ఆపదలో ఉన్న మహిళలు 08744- 248222 కానీ 8688005934 నెంబర్లు కాల్ చేసి సహాయతను పొందవచ్చునని చెప్పారు. సిబ్బంది కేంద్రంలో అందుబాటులో ఉంటారని కాల్ వచ్చిన తక్షణమే తగు చర్యలు తీసు కుని బాధితులకు అండగా ఉంటారని చెప్పారు. భార్యాభర్తల మధ్య మన స్పర్థలు, కుటుంబ సభ్యులు, భర్త మహిళను మానసికంగా, శారీరకంగా హింసించడం, మోసపోతున్న అమ్మాయిలు సఖి ' కేంద్రాన్ని ఆశ్రయించి న్యాయ సహాయం పొందాలని చెప్పారు. కేంద్రాకికి వచ్చిన మహిళలకు కౌన్సెలింగ్ చేస్తూ రాజీ కుదు ర్చుతూ వైద్యం, కౌన్సిలింగ్, పోలీసు, న్యాయం, వసతులు అనే ఐదు విభాగాలతో సమ్మిళితమై ఉంటుందని చెప్పారు. భర్త లేదా కుటుంబ సభ్యులు మహిళలను మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తే ఆ మహిళ సఖి కేంద్రాన్ని ఆశ్రయించవచ్చునని, గృహ నిర్బంధం, అ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడ టం వంటి బారిన బాధితు లు సఖి కేంద్రాన్ని ఆశ్రయించాలని చెప్పారు. కౌన్సిలింగ్ నిర్వహణ అనంతరం ఇద్దరి నివేదికలను పరిశీలించి రాజీ కుదురుస్తారని చెప్పారు. రాజీ కుదిరిన దంపతులపై ఆరు నెలల వరకు సఖి కేంద్రం సిబ్బంది పర్యవేక్షణ చేస్తారని, సయోధ్య కుదరని పక్షంలో న్యాయ కౌన్సిలర్ ద్వారా చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు.మహిళా శిశు సంక్షేమ అధికారి విజేత, మున్సి పల్ క మిషనర్ రఘు, కౌన్సిలర్ రుక్మాందర్ బండారి, జాగృతి యన్జిఓ పిడి కుముదిని, సిడిపిఓలు స్వర్ణలత లెనీనా, కన కదుర్గ, సఖి కేంద్రం అడ్మిన్, శుభశ్రీ, లీగల్ కౌన్సిలర్‌సునిత, సిబ్బంది పసు మతి, వసంత, శారద, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు

- కుల, చేతి వృత్తుల వారికి ఆర్థికాభివృద్ధి
- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం, అక్టోబర్ 06, (మనం బ్యూరో) : రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారి ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరం భక్త రామదాసు కళాక్షేత్రంలో బీసీ బంధు పథకం క్రింద రూ.3 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను 300 మంది లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతరించి పోతున్న కులవృత్తులకు జీవం పోయాలనే ముఖ్య ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి కుటుంబానికి వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయల సాయం అందించేందుకు బీసీ బంధు పథకం ప్రవేశ పెట్టారని తెలిపారు. కులవృత్తులకు జీవం పోయడంతో పాటుగా ప్రతి కార్మికుడు కార్మికుడిగా మిగిలి పోకుండా యజమాని కావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వర్యులు నిరుపేద కుటుంబాలకు బీసీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నేడు అందిస్తున్నదని అన్నారు. కుల వృత్తులకు ప్రభుత్వం లక్ష రూపాయలు అందచేస్తుందిని, రుణం కాదని ఇది గ్రాంట్ అని మంత్రి వివరించారు. తిరిగి చెల్లించాల్సిన పని లేదని స్పష్టం చేశారు. తమ వ్యాపార పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తున్నదని దీన్ని సద్వినియోగించుకుని బిసిలు ఆర్థికంగా ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. బిసి బంధు పథకం ద్వారా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రతీ నెల కొనసాగే నిరంతర ప్రక్రియ అని ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, నేడు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ గౌరవంగా జీవించాలనే ఉదేశ్యంతో కులవృత్తులను బలోపేతం చేస్తున్న మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. అణగారిన వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కులవృత్తులు, చేతివృత్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకుంటున్న ఏకైక సీఎం కేసీఆరేనని అన్నారు. మన కుటుంబాన్ని ఆదుకుంటున్న ముఖ్యమంత్రికి అండగా నిలవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బిసి సంక్షేమ శాఖ జిల్లా అధికారి జ్యోతి, కార్పొరేటర్లు మక్బూల్, బుర్రి వెంకట్ కుమార్, గజ్జెల లక్ష్మీ, దోన్వాన్ సరస్వతి, ముక్కాల కమల, పసుమర్తి రాంమోహన్, పాకాలపాటి విజయ నిర్మల, రావూరి కరుణ, బుడిగం శ్రీనివాస్, దాదే అమృతమ్మ, చిరుమామిళ్ళ లక్ష్మీ, దండా జ్యోతి రెడ్డి, నిరీషా రెడ్డి, మందడపు లక్ష్మీ, దనాల రాధ, కురాకుల వలరాజ్, మోతారపు శ్రావణి, రఘునాధపాలెం మండల జెడ్పీటీసీ ప్రియాంక, వైస్ ఎంపిపి గుత్తా రవి, సర్పంచ్‌లు మాదంశెట్టి హరి ప్రసాద్, మెంటెం రామారావు, ప్రదీప్, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముర్రేడు వాగు ఎడమ రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన

- 35 కోట్లతో రిటైనింగ్ వాల్ నిర్మాణం
- కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 06, (మనంప్రతినిధి): ప్రతి ఏడాది వర్షాకాలంలో సంభవించే వరదల వలన, విలువైన ఇండ్లు కోల్పోతున్న ప్రజలకు వచ్చే సీజన్ నుండి ఆ బాధలనుండి శాశ్వత విముక్తి పొందుతారని కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెం పట్టణంనుండి ప్రవహిస్తున్న ముర్రేడు వాగు గుండాల మండలం నుండి మొదలై టేకులపల్లి, లక్ష్మిదేవిపల్లి, పాల్వంచ మీదగా ప్రవహించి అనంతరం గోదావరిలో కలుస్తుంది. ప్రతి సంవత్సరం వర్షా కాలంలో ముఖ్యంగా జూలై, ఆగస్టు నెలల్లో భారీ వర్షాల కారణంగా, సుమారు 50 -60 వేల కుసెక్కుల వరదనీటి ప్రవాహంతో ప్రతీ ఏటా ముర్రేడు పరీవాహక ప్రాంతంలో నివాసముంటున్న, ముఖ్యంగా లక్ష్మిదేవిపల్లి మండలంలోని ముర్రేడువాగుకు ఎడమ వైపున ఉన్న సంజయ్ నగర్ మరియు ప్రశాంతి నగర్ గ్రామ పంచాయతీ పరిదిలో గల వాగు కట్ట కోతకు గురి కావటం జరుగుతుంది. ఈ కారణంగా వాగు ఎడమ వైపు కట్ట ఒడ్డుపైన నివశిస్తున్న అనేకమంది పేద ప్రజలు వారు గతంలో నిర్మించికొన్న విలువైన ఇండ్లు, కట్ట కోత వలన కూలిపోవటం జరుగుతుంది. సంజయ్ నగర్ మరియు ప్రశాంతి నగర్ గ్రామ పంచయతీ పరిధిలో ముర్రేడు వాగుకు ఎడమ వైపు కట్ట ఒడ్డు పైన ఉంటున్న అనేకమంది పేదప్రజలు నివాసం కోల్పోవటంతో పాటు తీవ్రమైన ఆస్తి నష్టం జరుగుతోంది. ఇందుకుగాను కొత్తగూడెం ఎం.ఎల్.ఎ. వనమా వెంకటేశ్వర రావు సూచన మేరకు ముర్రేడు వాగు ఎడమ వైపు వాగు కట్ట కోతకు గురి కాకుండా, భవిష్య త్తులో ఎటువంటి ఇండ్లు కూలి పోకుండా, మునుముందు ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఎడమ వైపు కట్ట కోతను అరికట్టేందుకుగాను నీటి పారుదల శాఖ ద్వారా తగిన అనుమతుల కొరకు రిటైనింగ్ వాల్స్ నిర్మించుటకు గాను, తగిన అంచనాలను తయారు చేసి ప్రభుత్వా నికి నివేదించిన మీదట, దీనికి గాను ప్రభుత్వం నీటి పారుదల శాఖకు చెందిన సలహాదారును నియమించింది. నీటిపారుదల శాఖ సూచనల ప్రకారం ముర్రేడు వాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న పెద్ద బండరాళ్ళు తొ లగింపుతో పాటు, వాగు ఎడమ వైపు కట్ట కోతను అరికట్టేందుకు శాశ్వత పరిస్కారానికి గాను తక్కువ ఖర్చుతో అధునాతన సాంకేతికతతో గ్యాబి యన్ వాల్స్ నిర్మించేందుకు అధికారులు సూచించారు. ఈ సమస్య గురించి కొత్త గూడెం ఎం.ఎల్.ఎ. వనమా వెంకటేశ్వరరావు పలుమార్లు స మస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి ముర్రేడు వాగు కోతను అరికట్టేందుకు, నీటిపారుదల శాఖ అధికారులతో అంచనాలు వేయించి, 3 3.50 కోట్ల రూపాయల నిధులను సిఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో మం జూరి చేయించారు. ఈ పనులకు సంబంధించి కొత్తగూడెం ఎం.ఎల్.ఎ. వనమా వెంకటేశ్వర రావు శుక్రవారం శంకుస్థాపన చేసారు. కొత్తగూడెం లక్ష్మిదేవిపల్లి ముర్రేడు బాధితులకు ఇచ్చిన వాగ్దానాన్ని నేరవేర్చానని ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. పనులు వెంటనే ప్రారం బించాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వన మా రాఘవేందర్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి, ఎంపీపీలు బాదావత్ శాంతి, బుక్య సోనా, జెడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్ రఘు, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపిఓ, ఇరిగేషన్ ఈఈ అర్జున్, పంచాయతీరాజ్ డిఇ, ఎఇ, టిపిఒ ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి, సొసైటీ వైస్ చైర్మన్ కూచిపూడి జగన్, ఎంపీటీసీలు కొల్లు పద్మ, బాబురావు, బుక్య రుక్మిణి, సర్పంచ్‌లు తాటి పద్మ, భూక్యా పద్మ, రెడ్డి, బలరాం నాయక్, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ ,మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సాంబశివరావు, డైరెక్టర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం

- మంత్రి హరీష్ రావు
- దర్పల్లిలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన





నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 6, (మనం న్యూస్): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేయనున్నట్లు రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో 33 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనానికి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు. చిమన్పల్లిలో నిర్మించతలపెట్టిన పిహెచ్‌సి భవనానికి భూమి పూజ చేశారు. హెలికాప్టర్ ద్వారా దర్పల్లికి చేరుకున్న మంత్రి హరీష్‌రావుకు హెలిప్యాడ్ వద్ద జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, జహీరాబాద్ ఎంపి బిబి.పాటిల్, ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ తదితరులు ఘన స్వాగతం పలుకగా, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి బహిరంగ సభ వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో హరీష్ రావు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ ఆసుపత్రులను మందుల కొరత వైద్యుల కొరత వెంటాడేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు బలోపేతమై ప్రజలకు భరోసా లభించిందన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కొత్తగా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో పాటు ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. నియోజకవర్గ కేంద్రాలకు, అన్ని మండలాల్లో వంద పడకల ఆసుపత్రులను నెలకొల్పుతున్నామని, ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య 30 నుండి 70 శాతానికి పెరిగిందన్నారు. ఇందులో భాగంగానే ధర్పల్లిలో 33 కోట్లతో నూతనంగా వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేశామని, ఏడాది కాలం లోపు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఇదే ఆసుపత్రిలో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కూడా కొనసాగిస్తామని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. తల్లీ, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని న్యూట్రిషన్ కిట్ అందిస్తున్నామని, బిడ్డ జన్మించాక కెసిఆర్ కిట్ ఇస్తున్నామని, నయాపైసా ఖర్చు లేకుండా ఇంటి వరకు ప్రత్యేక వాహనాల్లో బాలింతలను పంపించడం జరుగుతోందన్నారు. సర్కారీ దవాఖానాల బలోపేతంతో పలు ప్రైవేట్ ఆసుపత్రులు మూతపడే పరిస్థితి నెలకొందన్నారు. ఒకవైపు వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తూనే, పేదలకు కూడా వైద్య విద్య అందుబాటులోకి తెచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కొత్తగా 35 మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేశారని తెలిపారు. ఫలితంగా పది వేల వైద్య విద్య సీట్లు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ఆటో రిక్షా కార్మికులు, హమాలీల పిల్లలు కూడా వైద్య విద్యను అభ్యసిస్తుండలం తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఆరోగ్యలక్ష్మి, అమ్మఒడి వాహనాలు వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, గృహలక్ష్మి పథకంలోనూ మహిళలకే మంజూరీలు ఇస్తోందని మంత్రి హరీష్ రావు తెలిపారు. దేశవ్యాప్తంగా మరెక్కడ లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారి కోసం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని, బీడీ కార్మికులకు పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణాత్మకంగా అమలు చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథతో ప్రతి పల్లెలో తాగునీటి గోస దూరమైందని, కళ్యాణ లక్ష్మి ద్వారా 12 లక్షల 70 వేల మందికి ఇప్పటివరకు 11 వేల కోట్ల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఆసరా పెన్షన్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం రెసిడెన్షియల్ కళాశాలలు, రైతుబంధు, రైతు బీమా, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, తండాలకు జీపీ హోదా కల్పించడం, పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేయడం, సాగు రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ రైతులు పండించిన పంటను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయడం వంటి అనేక కార్యక్రమాలు తెలంగాణ ప్రభుత్వ సుపరిపాలనకు అద్దం పడుతున్నాయని అన్నారు. తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం, ఐటి ఉద్యోగాల కల్పన, వైద్యరంగం, ధాన్యం ఉత్పత్తి వంటి అనేక అంశాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా మారిందని హర్షం వెలిబుచ్చారు. ప్రజలు వాస్తవాలను గుర్తించి అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకెళ్తోందన్నారు. తెలంగాణ ఉద్యమం తరహాలో కొనసాగిన మిషన్ కాకతీయ కార్యక్రమం ఫలితంగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చెరువులన్నీ నిండుగా నీటితో కళకళలాడుతున్నాయన్నారు. ప్రభుత్వ వైద్యం ఎంతో మెరుగుపడి సామాన్య ప్రజలకు కూడా ఉచితంగా అధునాతన సేవలందుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ జనరంజక పాలనలో ఇంటింటికి, ప్రతి గడపకు సంక్షేమాభివృద్ధి పథకాలు చేరాయన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలుస్తూ, మరింత అభివృద్ధి కోసం బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి వేముల



బాల్కొండ, అక్టోబర్ 6, (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్నిమాపక కేంద్రాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రమాదాలు సంభవిస్తే వెంటనే స్పందించి నష్టాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సిఎం కెసిఆర్ సహకారంతో బాల్కొండ నియోజకవర్గంలో అద్వితీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 20 సబ్ స్టేషన్లు, వెయ్యి కోట్లతో రోడ్లు, బ్రిడ్జిలు, గోదాములు రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా నిర్మించుకున్నామన్నారు. ప్రజలు ఆలోచన చేయాలని కేసిఆర్ ను, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ సేఫ్టీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ ధ్యేయం

- ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా



నిజామాబాద్, అక్టోబర్ 6, (మనం న్యూస్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలిపారు. శుక్రవారం నగరంలోని న్యూ అంబేద్కర్ భవనంలో గృహ లక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలనలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా మారిందన్నారు. రాష్ట్ర ప్రగతిలో అగ్ర భాగానా నిజామాబాద్ నగరం ఉందన్నారు. సుందరమైనా నగరంగా నిజామాబాద్‌ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రతి వీధిలో రోడ్లు డ్రైనేజిలు ఆధునిక సదుపాయాలతో వైకుంఠధామాలు నిర్మాణం, ప్రజలు ఆహ్లాదకరమైన సేద దీరడానికి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. వృద్ధులు, వికాలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు పింఛన్లు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తుందన్నారు. బంగారు భవిత కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి లక్షా 20 వేల రూపాయలు ఖర్చు చేస్తూ ఉచితంగా కార్పొరేట్ విద్యను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. నిజామాబాద్ నగరంలో అద్భుతం గా మినీ ట్యాంక్ బండ్ ని నిర్మించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ దండు నీతు కిరణ్, డిప్యూటీ మేయర్ ఇద్రిస్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్, కార్పొరేటర్లు భైఖాన్, సుధా మధు, మల్లేష్ యాదవ్, బబ్లు ఖాన్, వెల్డింగ్ నారాయణ, షకీల్, బిఆర్ఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో అట్టహాసంగా ప్రారంభమైన ఘర్ ఘర్ నేతాజీ, హర్ ఘర్‌కో నేతాజీ

- నగరంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



కరీంనగర్, అక్టోబర్ 6 (మనం న్యూస్): ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కరీంనగర్ నియోజకవర్గ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి ఆధ్వర్యంలో హర్ ఘర్ కో నేతాజీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా కరీంనగర్ నగరంలోని సుభాష్ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పెద్ద ఎత్తున సుభాష్ చంద్రబోస్ విగ్రహం నుండి తెలంగాణ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 1500 మంది మహిళలు పురుషులు, యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఐఎఫ్‌బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్ళి వివరిస్తామని సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధన కోసం ప్రజలందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి అంబటి జోజిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఫలాలు అందరికీ అందడం లేదని కొద్దిమందికే పరిమితం అవుతున్నాయన్నారు. దేశం కోసం ఆనాడు ప్రాణ అర్పణలు చేస్తే, నేటి పాలకులు దేశాన్ని లూటీ చేస్తూ అమ్ముకు తింటున్నారన్నారు. దేశంలో 120 లక్షల కోట్లు అప్పు చేసి నేటి బిజెపి ప్రభుత్వం అచ్చేదిన్ అంటుందని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ శక్తులకు బహుళ జాతి సంస్థ లకు దేశ సంపదను అమ్ముతూ ప్రపంచ దేశాల ముందు దేశ పరువు ప్రతిష్ట లను దిగజార్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బం గడుపుతుందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన చేస్తుందని, నీళ్లు నిధులు నియామకాలు కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల చేతుల్లో బంధీ అయిపోయిందన్నారు. బంది అయిన తెలంగాణను, ప్రజలను కాపాడు కోవడం కోసం యువత నడుం కట్టాలన్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు లేక యువత నిర్వీర్యమైపోతుందన్నారు. బంగారు తెలంగాణలో మద్యం గల్లి గల్లి కి ఏరులై పారుతుందని ప్రజల బతుకు లను చిద్రం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల కోట్లు అప్పుచేసి ప్రజల నెత్తిన మోయలేని బారాలు మోపుతూ బంగారు తెలంగాణ అయిందంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, బతుకు తెలంగాణ కోసం సమస్త వర్గాలు ఏకతాటిపైకి రావాలని పిలుపు నిచ్చారు.రాబోయే అసెంబ్లీ ఎన్నికలు కరీంనగర్ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్‌దీప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్, రాష్ట్ర కమిటి సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డి, చొప్పదండి అసెంబ్లీ అభ్యర్థి ముత్యాల విజయ్ కుమార్, పెద్దెల్లి శేఖర్ జిల్లా కమిటి సభ్యులు పులమాటి సంతోష్, అతికం రాజశేఖర్ గౌడ్, బెక్కంటి రమేష్, గొల్లపల్లి ప్రశాంత్, బద్రి నేత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న వర్ధంతి

భీంగల్, అక్టోబర్ 6, (మనం న్యూస్): స్వాతంత్ర్య సమర యోధులు వడ్డే ఓబన్న వర్ధంతి కార్యక్రమాన్ని వడ్డెర కులస్తుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనచి త్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో వడ్డెర హక్కుల పోరాట సమితిసంఘ వ్యవస్థాపక అధ్యక్షులు సూర సురేష్, నాయకులు చంద్రం, భాస్కర్, అంజయ్య, రాజు, నరేష్, పులి, కుమార్, రాములు, గణేష్, నర్సయ్య పాల్గొన్నారు.

## సిఎం అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి వేముల



వేల్పూరు, అక్టోబర్ 6, (మనం న్యూస్): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో సిఎం అల్పాహార పథకాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ వడ్డించిన ఆయన, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. అనంతరం ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ మదిలోంచి పుట్టిన మరో మానవీయ కోణ పథకమే 'సీఎం బ్రేక్ ఫాస్ట్' అన్నారు. కెసిఆర్ జనరంజక పాలనలో భాగంగా ఎన్నో మానవీయ కోణంలో పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. పుట్టిన బిడ్డకు కేసిఆర్ కిట్, తర్వాత అంగన్ వాడి లో ఎగ్స్, తర్వాత గురుకుల పాఠశాలలో మంచి విద్యా, సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. ఒకప్పుడు 200 రెసిడెన్షియల్ పాఠశాలలుంటే కేసిఆర్ వెయ్యికి పైగా రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పారన్నారు. పేదవారు కూడా ప్రపంచంతో పోటీ పడేలా మంచి విద్యను అభ్యసించాలని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంలో బోధన ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పౌష్ఠిక ఆహారం అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. అట్లాగే మెరుగైన విద్య కోసం మన ఊరు మన బడి ద్వారా పాఠశాలలు బాగుచేస్కుని డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు చేశామన్నారు. మధ్యాహ్న భోజన పథకం లాగే విద్యార్థులకు మంచి పోషకాహారం కోసం సీఎం బ్రేక్ ఫాస్ట్ ఏర్పాటు చేశారని ఇందుకోసం ప్రభుత్వం 500 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. రోజుకు ఒక్క వెరైటీ ఇడ్లీ, పూరీ, కిచిడి మెనూ ప్రకారం 27వేల147 పాఠశాలలోని 23 లక్షల మంది విద్యార్థులకు రోజు అందించనున్నట్లు తెలిపారు. పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ చాల కేర్ తీసుకొని పెట్టాలనీ, పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబర్చాలని, శుచి శుభ్రత తప్పనిసరిగా పాటించాలనీ పాఠశాల ఉపాద్యాయులకు, నిర్వహులకు సూచించారు. పిల్లలు అందరు డాక్టర్లు,ఇంజనీర్లు,లాయర్లు,సైంటిస్టులు కావాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తాను కూడా ఇదే స్కూల్లో విద్యను అభ్యసించానని, సీఎం కేసిఆర్ దయతో మంత్రి హోదాలో ఇక్కడే 'సీఎం బ్రేక్ ఫాస్ట్' కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేల్పూర్ స్కూల్లో 640 మంది విద్యార్థులకు,జిల్లా వ్యాప్తంగా 1.46 లక్షల మందివిద్యార్థిని, విద్యార్థులకు 'సీఎం బ్రేక్ ఫాస్ట్' అందనుందని అన్నారు. రెడ్ క్రాస్ అధ్వర్యంలో విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్స్ అందజేశారు. డోంట్ బిషై బెటా అంటూ మంత్రి వారిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్,జిల్లా విద్యాధికారి,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే జీవన్ రెడ్డి
- ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభం



ఆర్మూర్, అక్టోబర్ 6, (మనం న్యూస్): పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు చూపుతో ఆలోచించి సిఎం అల్పాహార పథకం ప్రవేశపెట్టిందని ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. స్థానిక రాంమందిర్ పాఠశాలలో శుక్రవారం ముఖ్యమంత్రి అల్పాహారం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా, చురుకుగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే సర్కార్ బడుల్లో పౌష్టికాహారం అందించాలని ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పించారని పేర్కొన్నారు. ఈ అల్పాహార పథకం వల్ల ప్రతీ ఇంట్లో తల్లులకు ఉదయం శ్రమ తప్పుతుందన్నారు. దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక వ్యక్తి కాదు మహాశక్తి అని, ఆయన రూపొందించే ప్రతీపథకంలో మానవీయ కోణం ఉంటుందని కొనియాడారు. మానవీయ కోణంలో ఆలోచించి సీఎం ఈ గొప్ప అల్పాహారం కార్యక్రమం ప్రారంబించారన్నారు. ఈ పథకం ద్వారా 20 లక్షల మంది విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. దసరా తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా బ్రేక్ ఫాస్ట్ పథకం అమలవుతుంది అని జీవన్‌రెడ్డి చెప్పారు. రోజు వారీగా ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారమే పాఠశాలల్లో పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ పెట్టాలని ఆయన సూచించారు. ఎవరైనా సొంత పెత్తనాలు చేసినా, అల్పాహారంలో నాణ్యత లోపించినా సహించేదిలేదని జీవన్ రెడ్డి హెచ్చరించారు.

## సిఎం అల్పాహార పథకం ప్రారంభం



నిజామాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్): సర్కారు బడుల్లో చదువుకుంటున్న చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని శుక్రవారం జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావుతో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అర్బన్ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా అట్టహాసంగా ప్రారంభించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులతో కలిసి సహపంక్తిలో కూర్చుని అల్పాహారం తిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పని దినాల్లో ప్రతి రోజు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించాలని, శుచి శుభ్రత పాటించాలని నిర్వాహకులకు సూచించారు. చిన్నారులను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆప్యాయంగా పలకరిస్తూ, ప్రతి రోజు క్రమం తప్పకుండా బడికి వస్తూ చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో తొలి విడతగా సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలులోకి తేవడం జరిగిందని తెలిపారు. ఈ పథకం ద్వారా 1250 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. వారంలో ఆరు రోజుల పాటు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. రుచికరమైన, నాణ్యతతో కూడిన, పోషక విలువలు కలిగిన బ్రేక్ఫాస్ట్ విద్యార్థులకు అందించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా విద్యా శాఖ అధికారి దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారిణి రసూల్ బీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల రాస్తారోకో



సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 6, (మనం న్యూస్): తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరిస్తోందని నిరసిస్తూ పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం కక్ష పూరిత ధోరణి అవలంభిస్తోందన్నారు. ఇప్పటికైనా ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడం రమణ, సిపిఎం జిల్లా నాయకులు సూరం పద్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్, నాయకులు గోవిందు లక్ష్మణ్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి జయశీల, గౌరవాధ్యక్షురాలు భారతి, కోశాధికారి కస్తూరి, గాయత్రి, లత, చందన, లక్ష్మి, లావణ్య, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం




సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 6, (మనం న్యూస్): న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయంపై పోలీసుల దాడులను నిరసిస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ న్యూస్ క్లిక్ పోర్టల్ కార్యాలయం పై అందులో పని చేస్తున్న 47 మంది జర్నలిస్టులపై ఢిల్లీ పోలీసులు దాడులకు పాల్పడిన తీరు చాలా దురదృష్టకరమన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛా బావ ప్రకటనపై జరుగుతున్న దాడిని ఎస్ఎఫ్ఐ సిరిసిల్ల జిల్లా కమిటీ ఖండిస్తుందన్నారు. బిజెపి పాలనలో ప్రజాస్వామ్య సంస్థలు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక చర్యలను ఇప్పటికైనా మానుకోవాలని లేని యెడల వచ్చే ఎన్నికలలో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు సొల్లు సాయి, పెండల ఆదిత్య, అడేపు అభిషేక్, సెల్ల నవీన్, అరుణ్, రామ్ చరణ్, సాయి చరణ్, బాను, భాస్కర్ పాల్గొన్నారు.

## ముద్దాపూర్‌లో బిసిబంధు మంజూరు పత్రాల పంపిణీ



కొండపాక, అక్టోబర్ 06, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ఆర్థిక పురోగతికి వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్ గ్రామంలో పలువురికి మంజూరైన బిసి బంధు మంజూరు పత్రాలను శుక్రవారం రోజున నాయకులు శ్రీకాంత్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



కొండపాక, అక్టోబర్ 06, (మనం న్యూస్): చెరువులు, కుంటల్లో చేపలు పెంచడం ద్వారా మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. కొండపాక గ్రామంలో బతుకమ్మ చెరువు, నల్ల చెరువులలో శుక్రవారం చేపపిల్లలను నీటిలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికై ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని, కొద్ది కాలంలోనే అవి పెద్ద పెరిగిన అనంతరం వాటిని పట్టుకొని అమ్ముకోవడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి మాధురిరెడ్డి, ఎంపిటిసిలు మంచాల అనసూయ కనకరాములు, ఆరుట్ల లక్ష్మి కనకయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గణపురం మల్లేశం, రాజు, స్వామి, బండి చంద్రం, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ అడ్డా



కొమురవెల్లి, అక్టోబర్ 06, (మనం న్యూస్) : రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి జనగామ ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని కొమురవెలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ అధికార ప్రకటనకు ముందు కొమురవెల్లి పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద భారీగా బాణాసంచా కాల్చిసీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు అభినందనలు తెలిపారు. జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉందన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి సభ్యులు సిలివేరు సిద్ధప్ప, వైస్ ఎంపిపి కాయిత రాజేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లికిష్టయ్య, తలారి కిషన్, ముత్యం నర్సింలు గౌడ్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్ , పిఏసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింలు గౌడ్, నర్ర రఘువీరారెడ్డి, పుట్ట కనకరాజు, నర్సింగరావు, సార్ల సురేష్, సిలివేరు కనకమల్లేష్, బుడిగె రమేష్ గౌడ్, బచ్చల చందు, ఎండి. అర్షద్, అలీ, కొండ శ్రీధర్, అన్నెబోయిన సురేష్, ఎండి. షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

- పట్టణంలో డివిజన్ సాధన కరపత్రాల పంపిణీ



దుబ్బాక టౌన్, అక్టోబర్ 06, (మనం న్యూస్): దుబ్బాక నియోజకవర్గ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసి ఇంచార్జ్ మాడబోయిన శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం రెవెన్యూ డివిజన్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, స్థానికంగా డివిజన్ స్థాయి అధికారులు ఉండాలని కోరారు. దివంగంత నేత శ్రీరాం వెంకన్నను ఆదర్శంగా తీసుకొని దుబ్బాక అభివృద్ధి కోసం రెవెన్యూ డివిజన్ మంజూరుకు కృషి చేయాలని శ్రీరాం వెంకన్న విగ్రహానికి వినతిపత్రం అందించారు. అదేవిధంగా దుబ్బాక పట్టణంలోని పలు దుకాణాల్లో దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అన్ని అరహతలు ఉన్న నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకను శాసన సభ ఎన్నికలలోపే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసి ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ జేఏసి సభ్యులు రాజేష్, రాజేందర్, సంతోష్, యాదగిరి, కృష్ణ, విష్ణు. చంద్రశేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కేటీఆర్





వరంగల్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా నిర్మించిన మహిళల, బాలల సహాయ భరోసా సెంటర్‌ను ఐటీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లైంగిక దాడులకు గురైన మహిళలు, బాల బాలికలకు పూర్తి సహకారాన్ని అందించేందుకు తెలంగాణ ఉమేన్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో జెమిని సంస్థ సహకారంతో వరంగల్ రంగంపేట ప్రాంతంలో నూతనంగా భరోసా భవనాన్ని నిర్మించడం జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ భవనాన్ని ఐటీ శాఖ మంత్రి, స్థానిక మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, అడిషనల్ డిజిపి శిఖ గోయల్, వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథంతో కలిసి శిలా ఫలాకాన్ని ఆవిష్కరించగా, అడిషనల్ డిజిపి శిఖ గోయల్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా భరోసా కేంద్రం పనితీరును అడిషనల్ డిజిపి ఐటీ శాఖ మాత్యులకు వివరించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా భరోసా కేంద్రం ద్వారా ఎంత మంది లైంగిక దాడులకు గురైన బాధితులకు అందించందం జరిగింది, అలాగే ఇప్పటి వరకు ఎంత మంది భాదితులకు ప్రభుత్వం నుండి నష్ట పరిహారంను అండించబడిందని వివరించారు. ఈ సందర్భంగా ఐటీ మినిస్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, ఇందులో భాగంగా విమెన్ సేఫ్టీ విభాగం ద్వారా భరోసా, షీ టీం విభాగాలను ఏర్పాటు చేసి మహిళలు పూర్తి స్థాయిలో భద్రత కల్పించబడుతోందని ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అధునిక స్థాయిలో భరోసా కేంద్రం భవనంను నిర్మించబడిందని, రానున్న రోజుల్లో ప్రతి జిల్లాలో భరోసా కేంద్రలను ఏర్పాటు చేయబడుతుందని ఐటీ శాఖ మాత్యులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాక్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ పాషా, క్రైమ్ డిసిపి దాసరి మురళీధర్, ఏసిపి మల్లయ్య, ఇన్స్పెక్టర్లు సువర్ణ తోపాటు భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ళ స్థలాల కేటాయింపు సర్క్యులర్ కాపీని అందజేసిన కేటీఆర్



వరంగల్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : గ్రేటర్ వరంగల్ పరిధిలో ప్రభుత్వం నుండి వర్కింగ్ జర్నలిస్టులకు అందించాల్సిన ఇళ్ల స్థలాల కేటాయింపు సర్క్యులర్ కాపీని సిక్స్ మెన్ కమిటీకి మంత్రి కేటీఆర్ శుక్రవారం అందజేశారు. హౌజింగ్ సొసైటీల్లో సభ్యత్వం లేని నగర పరిధిలోని అర్హతగల వర్కింగ్ జర్నలిస్టులకు సొంతింటి స్థలం అందించేందుకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ జర్నలిస్టుల యూనియన్ల నేతల భాగస్వామ్యంతో ఏర్పడ్డ సిక్స్ మెన్ కమిటీ, చేస్తున్న పనిని ఆయన అభినందించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు అందించేందుకు ధడ సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్? క్లబ్ ఆధ్వర్యంలో రెండు సొసైటీలలోలేని అర్హులైన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం హసన్‌పర్తి మండలం మడిపల్లిలో కేటాయించిన 13 ఎకరాల స్థలానికి సంబంధించి సర్క్యూలర్ కాపీని సిక్స్ మెన్ కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కో కన్వీనర్ బొక్క దయాసాగర్, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మస్కపురి సుధాకర్ కతజ్ఞతలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంఎల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్‌లను కొంతకాలంగా ఇళ్ల స్థలాలు అందించాల్సిందిగా సిక్స్ మెన్ కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. శుక్రవారం మంత్రి కేటీఆర్‌తో భూ కేటాయింపు ఉత్తర్వులు తీసుకోవటం వల్ల ఎంతోకాలంగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న చిరకాలకోరిక త్వరలో నెరవేరబోతోందని కమిటీ హర్షం వ్యక్తం చేసింది. త్వరలోనే సర్క్యులర్‌పై వెంటనే జీఓ విడుదల చేయాలని ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను సిక్స్ మెన్ కమిటీ విజ్ఞప్తి చేసింది. వారి విజ్ఞప్తికి మంత్రి కేటీఆర్ సానుకూలంగా స్పందించారు. సీసీఎస్ఏతో మాట్లాడతానని చెప్పారు. భూమి ఇప్పించేందుకు కృషిచేసిన ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, పెద్దమనసుతో తన నియోజకవర్గ పరిధిలోని స్థలం అందించిన వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు సిక్స్ మెన్ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది. కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ, రెవెన్యూ అధికారులకు, ఇందుకోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భూకేటాయింపునకు సంబంధించిన విషయంపై అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు స్థలాలు అందించే ఏర్పాట్లపై త్వరలోనే సిక్స్ మెన్ కమిటీ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తుందని సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్ ప్రకటించారు.

## అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలలో మొండి చేయి

- బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే అగ్ర తాంబూలం
- పేద ప్రజలకు ప్రభుత్వ పథకాల అందకపోవటంపై కాంగ్రెస్ నిరసన
- ఆర్డీవోకి వినతి పత్రం అందచేసిన ఎంఎల్ఏ పొదెం వీరయ్య



భద్రాచలం, అక్టోబర్ 06 ( మనం న్యూస్) : ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు ఇవ్వకుండా,కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు వర్తింపజేయడంపై భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ నిరసన తెలిపింది. ఈ నిరసన కార్యక్రమంలో భద్రాచల శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య తెలంగాణ స్టేట్ ఎల్ఈఎం కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ పాల్గొని ప్రతి ప్రభుత్వ పథకం పేద ప్రజలకే చెందాలని ఆర్డిఓకి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటూ అర్హులైన పేద ప్రజలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి గౌరవం లేకుండా టిఆర్ఎస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అందరూ జిల్లాలోని అధికారులపై ఒత్తిడి తెచ్చి మరీ వార పార్టీ నాయకులు కార్యకర్తలకి ప్రభుత్వ పథకాల దోచిపెడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వాలు అందుకుండా దోచుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ దోపిడి దొంగల ముఠాను తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమికొట్టేందుకు తెలంగాణ ప్రజల సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారు భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్,ఎల్ డి ఎం కోఆర్డినేటర్ టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతిరెల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు నాగ సతీష్,బంధం శ్రీనివాస్ గౌడ్, భత్తుల తిరుపతయ్య, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, వెంకటాపురం మండల అధ్యక్షులు హుస్సేన్,జిల్లా ఎస్టి సెల్ వైస్ ప్రెసిడెంట్, పులిగుండాల సర్పంచ్ సోడి చలపతి,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖాన్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,సరెళ్ళ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా లెవెల్ లాన్ టెన్నిస్ పోటీలు ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 06, (మనంప్రతినిధి): సింగరేణి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో శుక్రవారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ లో కార్పొరేట్ మరియు కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఏరియా లెవెల్ లాన్ టెన్నిస్ పోటీలను సిఎంఓ పి.సుజాత, ఏజీఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు మరియు ఏసిఎంఓ విక్టర్ వందనం ముఖ్య అతిధులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, మంచి క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి ఉల్లాసానికి మాత్రమే కాకుండా మానసిక మరియు శారీరక ధృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. చిన్నతనం నుండి క్రీడలను మన రోజు వారి దినచర్యలలో ఒక భాగంగా పాటించినట్లయితే ఆరోగ్యమే మహా భాగ్యం లాగా మంచి ఆరోగ్యాన్ని సంపాధించొచ్చని అన్నారు. అదే విధంగాఈ క్రీడలలో సీనియర్ క్రీడాకారులతో పాటు యువ ఉద్యోగులు ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి కోల్ ఇండియా స్థాయి పోటీలలో సింగరేణి సంస్థ మరిన్ని పతకాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మెన్స్ సింగిల్స్, డబుల్స్ మరియు వెటరన్ సింగిల్స్, డబుల్స్ వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులను అక్టోబర్ 19 మరియు 20 వ తేదీలలో శ్రీరాంపుర్ ఏరియాలో జరిగే కంపెనీ లెవెల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రకాశం స్టేడియంలో కార్పొరేట్ ఏరియా నందు పని చేసే మహిళా ఉద్యోగులకు డిపార్ట్మెంటల్ త్రో బాల్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా సిఎంఓ పి.సుజాత, ఏజీఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, ఏసిఎంఓ విక్టర్ వందనం, వెల్ఫేర్ ఆఫీసర్ గౌరవ కార్యదర్శి సెక్రటరీ టి. శ్రీనివాస రావుతో పాటు సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, స్పోర్ట్స్ సూపర్వైసర్ ఎంసి. పోస్ నెట్, స్పోర్ట్స్ కో-ఆర్డినటర్ ఏ.వి.రమేష్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## తుది శ్వాస ఉన్నంత వరకు బీజేపీలోనే ఉంటా

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 06, (మనం న్యూస్) : నా తుది శ్వాస ఉన్నంత వరకు బీజేపీలోనే కొనసాగుతానని చెప్పారు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. బీజేపీని వదిలిపెట్టి ఇతర పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. కొంతమంది కావాలని నాపై దుష్ప్ర ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే నేను రెండు రోజుల క్రితం పార్టీ మారడం లేదని ప్రెస్ నోట్ కూడా విడుదల చేశానని తెలిపారు. తాను ఎక్కడ నుంచి పోటీ చేయాలనేది బీజేపీ అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఎల్బీనగర్ నుంచి పోటీ చేయమని అక్కడ ప్రజలు కోరుతున్నారని, మరోవైపు. మునుగోడు నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేయాలని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారని చెప్పారు. అధిష్టానం ఎక్కడి నుంచి పోటీ చేయమంటే అక్కడి నుంచి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఘట్ కేసర్‌లో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడారు.

## గంజాయి పట్టివేత



భద్రాచలం, అక్టోబర్ 06, ( మనం న్యూస్) : ఎక్సైజ్ కమీషనర్ ముషారాఫ్ అలీ ఫారుఖి ఉత్తర్వుల ప్రకారం ఖమ్మం ఎక్సైజ్ డీసీ జనార్దన్ రెడ్డి, ఏసీ గణేష్, ఎక్సైజ్ సూపరెంటెంట్ కొత్తగూడెం జానయ్య ఆదేశానుసారం ఏఈఎస్‌లు తిరుపతి, కరం చంద్ ఆధ్వర్యంలో, ఎస్టిఎఫ్‌డిటీం, ఎన్ఫోర్స్మెంట్ టీం ఖమ్మం. ,టాస్క్ ఫోర్స్ కొత్తగూడెం, ఎస్ హెచ్ ఓ భద్రాచలం టీమ్స్ భద్రాచలంలోని డిగ్రీ కాలేజీ సెంటర్, అంబేద్కర్ సెంటర్, బస్ స్టాండ్ ఏరియా, ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేయగా నిర్మల్‌లు చెందిన ఎస్.కె అద్నన్, ఎస్.కె అబ్బులు ముంబైకి చెందిన షఫీవుల్ల ముస్తక్ అహ్మద్ ఖాన్, ఆఫతక్ ముస్తక్ వీరు పోలీస్ స్టికర్ కలిగిన షిఫ్ట్ కార్ లో గంజాయి ని రవాణా చేస్తూ ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద అధికారులు వీరిని పట్టుకొన్నారు. వీరిని విచారించగ ఒడిశా రాష్ట్రము మల్కానగిరిలో గంజాయిని కొనుగోలు చేసి, దానిని ముంబైకి తీసుకెళ్లి విక్రాయిస్తామని పేర్కొన్నారు. వీరివద్ద నుండి(80 కేజీల 500 గ్రాములు) ఎండు గంజాయిని, రవాణాకి ఉపయోగించిన కార్‌ను, 3 మొబైల్ ఫోన్స్‌ని స్వాధీనం చేసుకొన్నారు.మరొక కేసులో పెద్దపల్లికి చెందిన తీగల శశి, దేవి రవితేజలు ఒడిశాలోని మల్కానగిరి నుండి గంజాయిని పెద్దపల్లికి (9 కేజీల 700 గ్రామ్స్) కేజీల ఎండు గంజాయిని యమహా బైక్ పై రవాణా చేస్తూ చెక్ పోస్ట్ వద్ద అధికారులు పట్టుకున్నారు. వీరి వద్ద నుండి అధికారులు (2)మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈరోజు మొత్తం (2) కేసులలో (90 కేజీల 200గ్రాముల) గంజాయి ని, ఒక షిఫ్ట్ కారు, ఒక యమహా బైక్ ను మరియు (5)మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోనైనది. పట్టుకున్న మొత్తం ప్రాపర్టీ విలువ రూ 26,30,000 ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఇట్టి దాడులలో సీఐలు ఎస్.కె. లతీఫ్ (హైదరాబాద్) వై సర్వేశ్వర్ (ఖమ్మం). నాగేశ్వరావు (కొత్తగూడెం) ఎస్.కె రహీమున్నిసా (భద్రాచలం) ఎస్సులు అనిల్, మురళి, గౌతమ్, మురళీకృష్ణ, రతన్‌లు హెడకానిస్టేబుల్స్: రామకృష్ణ, హబీబ్, అలీం, రాథోడ్ కానిస్టేబుల్స్: వెంకటనారాయణ, సుదీర్, హరీష్, వెంకటేష్, విజయ్, సుమంత్, రాజేష్, అన్వార్‌లు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌ను కలిసిన జడ్పీటీసీ గుడి వంశీ



లింగాల ఘనపురం, అక్టోబర్ 06, (మనం న్యూస్) : వరంగల్ పట్టణంలో శుక్రవారం పలు అభివద్ధి పనుల, శంఖుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాల పర్యటనలో భాగంగా రాష్ట్ర నాయకులు కేశవరావు ఇంటి దగ్గర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ను రాష్ట్ర యువనాయకుడు, లింగాల ఘనపురం జెడ్పీటీసీ గుడి వంశీదర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అందజేశారు.

## పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం

నర్మెట్ట, అక్టోబర్ 06, (మనం న్యూస్) : మండలంలోని ఇప్పలగడ్డ గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న కానుగంటి సుఖేష్ 10 రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు తీవ్ర గాయాలైన బాధితున్ని కుటుంబ సభ్యులు యశోద ఆసుపత్రిలో చేర్పించి చికిత్స జరిపిస్తున్నారు కాగా బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించిన ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ రూపాయలు 10000 ఇప్పలగడ్డ సర్పంచ్ నీరటి రాణి సుధాకర్ రూపాయిలు 20000 ఆర్థిక సహాయం అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పాకిస్థాన్ శుభారంభం..
# నెదర్లాండ్స్‌పై ఘన విజయం!



హైదరాబాద్: వన్డే ప్రపంచకప్ 2023లో పాకిస్థాన్ శుభారంభం చేసింది. నెదర్లాండ్స్‌తో ఉప్పల్ మైదానం వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పాకిస్థాన్ 81 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. బౌలర్లు సత్తా చాటడంతో పాకిస్థాన్ సునాయస విజయాన్నందుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49 ఓవర్లలో 286 పరుగులకు కుప్పకూలింది. మహమ్మద్ రిజ్వాన్(75 బంతుల్లో 8 ఫోర్లతో 68), సౌద్ షకీల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్సో 68) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మహమ్మద్ నవాజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 39), షాదాబ్ ఖాన్(34 బంతుల్లో 2 ఫోర్లు, సిక్సో 32) కీలక ఇన్నింగ్స్ ఆడారు. నెదర్లాండ్స్ బౌలర్లలో బాస్ డీ లీడ్(4/62) నాలుగు వికెట్లతో పాకిస్థాన్ పతనాన్ని శాసించగా.. కొలిన్ అకెర్మన్(2/39) రెండు వికెట్లు తీసాడు. ఆర్యన్ దత్, లోగన్ వాన్ బీక్, పాల్ వాన్ మీకెరెన్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన నెదర్లాండ్స్ 41 ఓవర్లలో 205 పరుగులకు కుప్పకూలింది. బౌలింగ్‌లో 4 వికెట్లతో సత్తా చాటిన బాస్ డీ లీడే(68 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 67)తో పాటు ఓపెనర్ విక్రమ్జీత్ సింగ్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. లోగన్ వాన్ బీక్(28 నాటౌట్) ఒంటరి పోరాటం చేయగా.. తెలుగు తేజం తేజ నిడమనూరు(5) తీవ్రంగా నిరాశపరిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారీస్ రౌఫ్(3/43) మూడు వికెట్లు తీయగా.. హసన్ అలీ(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు. షాహీన్ షా అఫ్రిది, ఇఫ్తికర్ అహ్మద్, మహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ తీసారు. బ్యాటింగ్‌లో 38 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ పాకిస్థాన్‌ను మహమ్మద్ రిజ్వాన్, సౌద్ షకీల్ ఆదుకున్నారు. నాలుగో వికెట్‌కు 120 పరుగులు జోడించారు. చివర్లో మహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ ఏడో వికెట్కు 64 పరుగులు జోడించి పాక్‌కు పోరాడే లక్ష్యాన్ని అందించారు.

## వారి వల్లే ఈ విజయం.. హైదరాబాద్ ఫ్యాన్స్ సూపరో సూపర్!



హైదరాబాద్: సౌద్ షకీల్, మహమ్మద్ రిజ్వాన్ సూపర్ బ్యాటింగ్‌కు తోడు బౌలర్లు సత్తా చాటడంతోనే వన్డే ప్రపంచకప్ 2023లో శుభారంభం చేసామని పాకిస్థాన్ కెప్టెన్ బాబర్ ఆజామ్ తెలిపాడు. నెదర్లాండ్స్‌తో ఉప్పల్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్లో సమష్టిగా రాణించిన పాకిస్థాన్ 81 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయానంతరం మాట్లాడిన బాబర్ ఆజామ్.. హైదరాబాద్ అభిమానుల మద్దతుకు ఫిదా అవుతున్నట్లు తెలిపాడు. సొంత అభిమానుల్లా తమకు మద్దతు తెలుపుతున్నారని చెప్పిన బాబర్ ఆజామ్.. భారత్ ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తున్నామని తెలిపాడు. 'హైదరాబాద్ అభిమానుల మద్దతు చూస్తుంటే సంతోషం కలుగుతోంది. ఈ నగర ఆతిథ్యాన్ని ఆస్వాదిస్తున్నాం. ఈ ఫలితం పట్ల నేను సంతృప్తిగా ఉన్నాను. ఈ విజయం క్రెడిట్ బౌలర్లదే. బౌలింగ్లో అద్భుతంగా మొదలుపెట్టాం. మిడిల్ ఓవర్లలోనూ వికెట్లు తీసాం. బ్యాటింగ్‌లో మాత్రం ఆరంభంలోనే వికెట్లు కోల్పోయాం. అయినా రిజ్వాన్, షకీల్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నారు. సౌద్ షకీల్ ఇన్నింగ్స్ నిర్మించిన తీరు చూస్తేనే అతను ఎంత మెరుగయ్యాడో అర్థమవుతోంది. తొలి 10 ఓవర్లలో మా బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేసి ప్రత్యర్థిని కట్టడి చేశారు.'అని బాబర్ ఆజామ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49 ఓవర్లలో 286 పరుగులకు కుప్పకూలింది. మహమ్మద్ రిజ్వాన్(75 బంతుల్లో 8 ఫోర్లతో 68), సౌద్ షకీల్(52 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌లతో 68) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మహమ్మద్ నవాజ్(43 బంతుల్లో 4 ఫోర్లతో 39), షాదాబ్ ఖాన్(34 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌లతో 32) కీలక ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన నెదర్లాండ్స్ 41 ఓవర్లలో 205 పరుగులకు కుప్పకూలింది. బౌలింగ్లో 4 వికెట్లతో సత్తా చాటిన బాస్ డీ లీడే(68 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సుతో 67)తో పాటు ఓపెనర్ విక్రమ్జీత్ సింగ్(67 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. పాకిస్థాన్ బౌలర్లలో హ్యారీస్ రౌఫ్(3/43) మూడు వికెట్లు తీయగా.. హసన్ అలీ(2/33) రెండు వికెట్లు పడగొట్టాడు. షాహీన్ షా అఫ్రిది, ఇఫ్తికర్ అహ్మద్, మహమ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ తలో వికెట్ తీసారు.

# మెన్స్ హాకీలో జపాన్‌ను చిత్తు చేసిన భారత్

హాంగ్జౌ: చైనాలో జరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్కు మరో బంగారు పతకం దక్కింది. శుక్రవారం సాయంత్రం జరిగిన మెన్స్ హాకీ ఫైనల్లో హర్మన్ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు జపాన్ ఘన విజయం సాధించి గోల్ మెడల్ నెగ్గింది. ఈ స్వర్ణంతో కలిపి ఈ ఆసియాడ్లో భారత్ ఇప్పటి వరకు సాధించిన మొత్తం గోల్ మెడల్స్ సంఖ్య 22కు చేరింది. హాకీ ఫైనల్ మ్యాచ్లో భారత్ ఆది నుంచీ ఆదిపత్యం కనబర్చింది. చివరికి 5-1 గోల్స్ తేడాతో జపాన్ను చిత్తుచేసింది. ఈ గెలుపు ద్వారా భారత్ స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకోవడమేగా 2024లో జరిగే పారిస్ ఒలింపిక్స్ బెర్తును కూడా కన్ఫామ్ చేసుకుంది. కాగా, ఈ పతకంతో కలిపి ఆసియా క్రీడల్లో భారత్ ఇప్పటివరకు మొత్తం 4 బంగారు పతకాలు గెలిచినట్లయ్యింది. దాంతో ఆసియాడ్లో ఇప్పటివరకు 4 గోల్ మెడల్స్ గెలిచిన దక్షిణకొరియా రికార్డును భారత్ సమం చేసింది. కాగా, ఆసియాడ్లో ఇప్పటివరకు అత్యధిక స్వర్ణాలు గెలిచిన రికార్డు పాకిస్థాన్ పేరిట ఉంది. పాక్ ఆసియా క్రీడల్లో మొత్తం 9 గోల్ మెడల్స్ గెలుచుకుంది.



## టైట్ బ్లాక్ ఔట్ ఫిట్‌లో కన్నుల విందు



బ్లాక్ డ్రెస్‌లో టాప్ లేపేసిన మృణాల్ ఠాకూర్ మ్యాడ్ ఫోజ్‌లు ఇస్తూ అలరిస్తోంది. టైట్ బ్లాక్ ఔట్ ఫిట్‌లో కన్నుల విందు ఉత్తరాది ప్రేక్షకులను బుల్లి తెర ద్వారా మొదట ఎంటర్ టైన్ చేసిన మృణాల్ ఠాకూర్ అక్కడ నుంచి వెండి తెరపై అడుగు పెట్టింది. టాలీవుడ్‌లో సీతారామం సినిమాతో అడు గు పెట్టింది. ప్రస్తుతం నానితో ఒక సినిమాను చేయడంతో పాటు సౌత్‌లో పలు సినిమాలకు ఇప్పటికే సైన్ చేసింది. బాలీవుడ్ లో కూడా ఈమె వరుస సినిమాలతో జోష్ మీద ఉంది. ఒక వైపు సినిమాల్లో బిజీ బిజీగా నటిస్తూ ఆకట్టుకుంటూ ఉంది. మరో వైపు ఇలాంటి హాట్ ఫోటో షూట్స్‌తో రెచ్చిపోతూ ఉంది. తాజాగా టైట్ బ్లాక్‌డ్రెస్‌లో కన్నుల విందు చేసింది. సాధారణంగా వైట్ డ్రెస్‌లో ముద్దుగుమ్మలు ఏంజిల్స్ మాదిరిగా ఉంటారు. బ్లాక్ డ్రెస్ చాలా కొద్ది మందికి మాత్రమే నప్పుతాయి. అలాంటిది మృణాల్ ఠాకూర్‌కి బ్లాక్ డ్రెస్ అదిరింది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మృణాల్ బ్లాక్ డ్రెస్‌లో కన్నుల విందు చేస్తున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. బ్లాక్ డ్రెస్‌లో టాప్ లేపేసిన మృణాల్ ఠాకూర్ మ్యాడ్ ఫోజ్‌లు ఇస్తూ అలరిస్తోంది. బ్లాక్ వెల్వెట్ డ్రెస్‌లో ఈ అమ్మడు భలే ముచ్చటగా ఉందంటూ ఆమె ఫ్యాన్స్‌తో పాటు అంతా కూడా కామెంట్స్ చేస్తున్నారు. ఈ రేంజ్‌లో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు మరిన్ని సినిమాల్లో హాట్ పాత్రల్లో నటించే అవకాశాలు ఉన్నాయి.

## సుశాంత్‌ని చాలా మిస్ అవుతున్నా..



2020లో బాలీవుడ్ యాక్టర్ సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ అనుమానాస్పద మృతి తర్వాత నటి రియాచక్రవర్తి దారుణంగా ట్రోలింగుకు గురైన విషయం తెలిసిందే. సుశాంత్ కేసులో సీబీఐ దర్యాప్తులో భాగంగా అరెస్ట్ అయిన రియా చక్రవర్తి ఆ తర్వాత విడుదలైంది. రిలీజ్ తర్వాత చాలా కాలంగా అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. తాజాగా ఆ విషయం గురించి ఇండియా టుడే కాంక్లేవ్ ముంబై 2023లో మాట్లాడింది రియా చక్రవర్తి. ఓ కథకు రెండు పార్శ్వాలు ఉన్నాయని నేనెప్పుడూ నమ్ముతాను.. అందరూ దానిని నమ్మరు. ఆ రోజు.. ఈ రోజు జీవితం రౌండప్ అయిపోయింది. 2020 తర్వాత నేను మొదటిసారి మీడియాతో మాట్లాడుతున్నా. ఎందుకంటే నేను సిద్ధంగా ఉన్నానని అనుకున్నా.. ఇప్పుడు జీవితం ముందుకు సాగుతోంది.. నేను కోరుకుంటున్నది షేర్ చేయడానికి ఇండియా టుడే కాన్క్లేవ్ కంటే ఉత్తమమైనది ఏదీ లేదనుకుంటున్నానని చెప్పింది. కొత్తగా ఆవిష్కృతమైన నేను చాలా డిఫరెంట్. నేనిప్పుడు భౌతికంగా 31 ఏళ్ల మహిళ శరీరంలో ఉన్న 80 ఏళ్ల మహిళ (మానసికంగా)గా భావిస్తున్నానని చెప్పుకొచ్చింది. తాను సుశాంత్ సింగ్ రాజ్పుత్ని చాలా మిస్ అవుతున్నానని. స్నేహితుడు, భాగస్వామి, సహచరుడు లేకుండా నా జీవితాన్ని ఊహించడం చాలా కష్టమని భావోద్వేగానికి లోనైంది రియా చక్రవర్తి. మేము ఆర్మీలో ఉన్నప్పుడు మా నాన్న నాకు చెప్పారు.. మమ్మల్ని కాల్చి చంపేటప్పుడు సరెండర్ అవ్వొద్దన్నారు. ఆయన చెప్పినట్టుగానే నిలబడి.. ఎదురుపడి బుల్లెట్ తీసుకుంటామని చెప్పింది రియాచక్రవర్తి. భారత దేశంలోని పురుషులు తమ భార్యలు లేదా స్నేహితురాళ్ల మాట ఖచ్చితంగా వినరు. ఒకవేళ వారు వింటే మరింత మెరుగైన సమాజం ఉండేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పుకొచ్చింది. ఈ కేసును ఎటూ తేల్చలేదు.. ఈ కేసులో ఎంతో మానసిక వేదనను అనుభవించిన రియాచక్రవర్తి మళ్లీ సాధారణ జీవితంలోకి వచ్చినట్టు చెప్పడంతో.. ఆమె ధైర్యానికి అందరూ సెల్యూట్ చేస్తున్నారు.



మనం సినిమా manamcinema

## డేటింగ్‌లో శ్రద్ధా కపూర్..

బాలీవుడ్ భామ శ్రద్ధా కపూర్ బీ టౌన్‌లో పరిచయం అక్కర్లేని పేరు. ఆమె ప్రముఖ నటుడు శక్తి కపూర్ కుమార్తెగా ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. 2010లో టీన్ పట్టి సినిమాలో ఒక చిన్న పాత్ర ద్వారా కెరీర్ ప్రారంభించిన శ్రద్ధా.. లవ్ కా ది ఎండ్ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 2013లో విడుదలైన ఆషికి- 2 చిత్రంలో నటనకు విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలోని ఆమె నటనకు ఫిలింఫేర్ ఉత్తమ నటి పురస్కారానికి నామినేషన్ కూడా లభించింది. శ్రద్దా సినిమాల్లో నటించడంతో పాటు మంచి సింగర్ కూడా. తన సినిమాల్లో చాలా పాటలు పాడింది. అయితే తాజాగా ఈ భామకు సంబంధించిన ఓ న్యూస్ నెట్టింట తెగ వైరలవుతోంది. గతంలో ఆషికి-2 నటుడు ఆదిత్య రాయ్కపూర్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు రూమర్స్ వచ్చిన సంగతి తెలిసిందే. వారి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ చూసి.. ఆఫ్ స్క్రీన్‌లోనూ రిలేషన్లో ఉన్నారని అప్పట్లో టాక్ వినిపించింది. ఆ తర్వాత ప్రముఖ ఫోటోగ్రాఫర్ రోహన్ శ్రేష్ఠతో చెట్టాపట్టాలేసుకుని పలు పార్టీలకు హాజరైంది. ఆ సమయంలో శ్రద్దా కపూర్‌పై డేటింగ్ రూమర్స్ వచ్చాయి. తాజాగా శ్రద్ధా కపూర్ అతనితో డేటింగ్‌లో ఉందన్న వార్త బీటౌన్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. తు జూతీ మైన్ మక్కర్' చిత్రానికి సహ రచయితగా పని చేసిన రాహుల్ మోడీతో శ్రద్ధా కపూర్ డేటింగ్ చేస్తోందని బీ టౌన్ టాక్. అయితే ఈ రూమర్స్‌పై ఇప్పటివరకు అధికారికంగా ఎవరూ స్పందించలేదు. అయితే ఈ జోడీ రిలేషన్లో ఉన్నట్లు వస్తున్న వార్తలపై ఫ్యాన్స్ ఆసక్తి చూపుతున్నారు. నెటిజన్స్ సైతం న్యూ లవ్ బర్డ్స్ ఇన్ బాలీవుడ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా.. ఇటీవలే మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో శ్రద్ధా కపూర్‌కు ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. కాగా.. తూ ఝూతీ మైన్ మక్కర్ చిత్రం 2023లో విడుదలైంది. లవ్ ఫిల్మ్స్, టి-సిరీస్ ఫిలమ్స్ బ్యానర్లపై లవ్ రంజన్, అంకుర్ గార్గ్ నిర్మించిన ఈ సినిమాకు లవ్ రంజన్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, శ్రద్ధా కపూర్, డింపుల్ కపాడియా, అనుభవ్ సింగ్ బస్సీ ప్రధాన పాత్రల్లో నటించారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.